



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 142 | వెల : 4 | బుధవారం 07 మే 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

/హైదరాబాద్,మే6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

### ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై

# సీఎం సమీక్ష !



/హైదరాబాద్,మే6:తెలంగాణలో రాబోయే 50 సంవత్సరాల అవసరాలను తీర్చడానికితగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ఇతర రోడ్లు, జంక్షన్లు వాటి మధ్య కనెక్టివిటీని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను సమీక్షించిన ముఖ్యమంత్రి, పలు మార్పులను సూచించారు.రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణంతో పాటు ఇతర అంశాలపై రోడ్లు, భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి సమీక్షిం చారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం,

వివరాలు 2లో

# పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు
- ఖర్గే వ్యాఖ్యలపై మండపడ్డ బిజెపి నేతలు



/న్యూఢిల్లీ,మే 06: పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. హహల్గాం ఉగ్రదాడి ఘటనకు మూడు రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం అందడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నా రని అన్నారు. జార్ఖండ్‌లోని రాంచీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. ఇంటెలిజెన్స్ వైఫల్యం

వివరాలు 2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ముక్కు సూటి మనిషి

- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు



హైదరాబాద్,మే6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు, అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చీట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించి నట్టు-మాట్లాడారు .. దానికి హర్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు

వివరాలు 2లో



### హోంశాఖ ఆదేశాలతో

# నేడు మాక్ డ్రిల్

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహణ**

/హైదరాబాద్,మే6: భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం

వివరాలు 2లో

### కాంగ్రెస్ ఖేల్ ఖతం..

# దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



రాజన్నసిరిసిల్ల,మే6: ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసి ఒదని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్,

వివరాలు 2లో



## సీఎం రేవంత్‌కు సరస్వతీ పుష్కరాల ఆహ్వానం

/హైదరాబాద్,మే6: భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సరస్వతీ పుష్కరాల ఆహ్వానం అందింది. పుష్కరాల్లో పాల్గొనా ల్సిం దిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డికి దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ ఆహ్వానం అందిం చారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి జూబ్లీ హిల్స్ నివాసంలో మంగళవారం రాత్రి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎ మ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కి మంత్రి ఆహ్వానం అందించారు. ఈనెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పా టు జరిగే భూపాలపల్లి జిల్లా కాళే శ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా చేస్తున్న ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడి గి తెలుసుకున్నారు.

### రేవంత్ రెడ్డివి దివాళాకోరు

# రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



/హైదరాబాద్,మే6: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు- చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా

వివరాలు 2లో

### బిఆర్ఎస్ అభివృద్ధి

# గాలి బుడగ

- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల



/హైదరాబాద్,మే6:గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శిం చారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీ ఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌పై సీఎం సమీక్ష !

(మొదటి పేజీ తరువాయి)

జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపా ట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికా రులకు తెలిపారు. హైదరాబాద్ – శ్రీశైలం జాతీ య రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యా మ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. రహదా రులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

## హోంశాఖ ఆదేశాలతో నేడు మాక్ డ్రిల్

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బంధం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు. ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు– 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ– డ్రిల్ నిర్వహించనున్నారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

**- బిఆర్ఎస్ లాగా బుకాయించడం రాదు**

**- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి**

/హైదరాబాద్,మే6: తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పు లకు నెలకు రూ.7 వేల కోట్లు– కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించు కున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శిం చారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభ లో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి పేర్కొన్నారు.

## సియుఇటి- యుజి పరీక్షలు వాయిదాకు మొగ్గు

న్యూఢిల్లీ,మే6: సియుఇటి – యుజి పరీక్షలను వాయిదా వేయాలని నేషనల్ -టె-స్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) భావిస్తున్నట్లు– సంబంధిత వర్గాలు మంగళవారం ప్రకటించాయి. షెడ్యూల్ ప్ర కారం ఈ పరీక్షలు మే 8 నుండి జూన్ 1 వరకు, భారత్ సహా వివిధ దేశాలలో పలు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే

## పహల్గామ్ దాడి.. మోడీకి ముందే తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ప్రభుత్వం కూడా దీనిని అంగీకరించింది. ఇంటెలిజెన్స్ పటిష్టం చేసుకుంటామని వాళ్లే చెప్పారు. అయితే దాడికి మూడు రోజుల ముందే ప్రధానికి నిఘా సమాచారం అందినట్టు నాకు తెలిసింది. దాంతోనే ఆయన జమ్మూకశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వార్తా పత్రికల్లో కూడా చూశాను. దీనిపై ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. రాంచీ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ మాటలు మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేసింది. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని భాజపా అధికార ప్రతినిధి తుహిన్ సిన్హా మీడియాతో అన్నారు. ఉగ్రవాదంపై పోరు నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో ప్రధాని మోదీ, కేంద్రప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని మరో నేత ప్రశ్నించారు. పాకిస్థాన్‌పై దాడి విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా మేం మద్దతు ఇస్తామని చెప్తూనే.. మరోవైపు దేశాన్ని బలహీన పరిచే ప్రయత్నం చేస్తున్నారు. పహల్గాం ఘటన విషయంలో ప్రధానిపై విమర్శలు చేయడం దురదృష్టకరమని భాజపా సీనియర్ నేత రవిశంకర్ మండిపడ్డారు. పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత పాక్ నడ్డివిరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిపై విమర్శలు చేయడంపై కాంగ్రెస్ తీరును బిజెపి ఎండగట్టింది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కు సూటి మనిషి

(మొదటి పేజీ తరువాయి)

తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డికు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవు పలికారు. ఉద్యో గుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మికుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నిం చారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమా నపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52 రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్ లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్ళీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందు. రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు

## ప్రభుత్వంతో చర్చలు సఫలం.. తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా

/హైదరాబాద్,మే6:తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమ స్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు.ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.



## పార్టీ కష్టకాలంలో అండగ ఉన్నవారిని కాపాడుకుంటాం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి



**తంగళ్ళపల్లి మే 6:** పార్టీ కష్టకాలంలో అండగ ఉన్నవారిని కాపాడుకుంటూనే,కొత్త వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని తెలిపారు. పార్టీ పునరేకీకరణతో పార్టీ పునర్జీవం పోసుకుంటుందనీ పేర్కొన్న కేకే మహేందర్ రెడ్డి వ్యక్తిగత బేధనిప్రాయలకు పోకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సిరిసిల్ల, తంగళ్ళపల్లి, ముస్తాబాద్ బ్లాక్ 1 స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేకే మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యతిదులుగా పాల్గొన్న ఏఐసీసీ అబ్జర్వరులు ఫక్రుద్దీన్,కృష్ణారెడ్డి పది సంవత్సరాల బిఆర్ఎస్ దుష్టదుహంకర పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీకి పట్టాం కట్టారు. రేవంత్ రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో ధైర్యం వచ్చింది. బీఆర్ఎస్ పార్టీని ఢీకొనే నాయకుడు వచ్చాడని రాష్ట్ర ప్రజలు నమ్మారు,ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటాము, గత బీఆర్ఎస్ హయంలో బతుకమ్మ చీరాల పేరు మీద నేతన్నలు మోసం చేసి దోచుకున్నారు. నేతన్నలకు బకాయిలు ఇవ్వకుండా మోసం చేశారు. రాజకీయం వేరు,వ్యాపారం వేరు, ప్రభుత్వం వేరు,చేనేత రంగానికి సంబంధించి సుమారు రూ.250 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుద చేసి నేతన్నలకు అండగా నిలిచాం,నేతన్నలను అండగా ఉండి ఆదుకొనే ప్రయత్నం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు. ప్రాంతీయ తత్వంతో బీఆర్ఎస్,మత తత్వంతో బీజేపీ పార్టీలు ప్రజలను ఎడమార్చే ప్రయత్నం చేస్తూ వస్తున్నాయి. దేశానికి స్వాతంత్యం తెచ్చింది,దేశ సౌర్వభౌమాధీకారాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ మరియు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో 74 ప్రభుత్వ రేషన్ షాపుల్లో నలుగురే ఎస్సీలు

### పెద్దపల్లి,జిల్లాలో 413 ప్రభుత్వ రేషన్ డీలర్ షాపుల ను ప్రక్షాళన చేయించి ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయండి



**6 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** పెరిగిన జనాభా కు అనుగుణంగా మరిన్ని నూతన రేషన్ డీలర్ షాపులను ఏర్పాటు చేయించండి, జిల్లాలో,ఖాళీగా ఉన్న 40 రేషన్ డీలర్ షాపులకు నోటిఫికేషన్ వేయించండి ఎస్సీ ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం డీలర్ షాపులు కేటాయించాలి ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ కొంకటి లక్ష్మీనారాయణకి, వినతి పత్రం అందజేసినఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు పెద్దపల్లి జిల్లాలోని 413, ప్రభుత్వ రేషన్ డీలర్ షాపులను ప్రక్షాళన చేయించి,ఎస్సీ ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం రేషన్ డీలర్ షాపుల కేటాయింప చేయించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ గారికి మంగళవారం హైదరాబాదులో, డిస్టిక్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు ,వినతి పత్రం అందజేశారు, పెద్దపల్లి,జిల్లాలోనే అతిపెద్ద పట్టణంగా పేరుగాంచిన గోదావరిఖని అర్బన్ ప్రాంతంలో, 74 రేషన్ షాపులు నడుస్తుంటే, కేవలం నలుగురు మాత్రమే ఎస్సీలు ఉన్నారని కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అధికారికంగా పెద్దపల్లి జిల్లాలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న దాదాపు 40 ప్రభుత్వ రేషన్ షాపులకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయించి పెరిగిన జనాభాకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయించి దళిత వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది రేషన్ డీలర్ షాపుల కేటాయింపులో కూడా గతంలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు తీవ్ర నష్టం జరిగింది దశాబ్దాల తరబడి ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ షాపులకు తక్షణమే నోటిఫికేషన్ వేయించి ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ షాపుల ను, రిజర్వేషన్ ప్రకారం కేటాయింప చేయించాలని కమిషన్ సభ్యునికి విజ్ఞప్తి చేశారు జిల్లా అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, పెద్దపల్లి జిల్లాలో 413 రేషన్ షాపులో గాను పెద్దపల్లి మండలంలో 57 , శ్రీ రాంపూర్,లో 24 ఓదెల,23, సుల్తానాబాద్ లో 43 ఎలిగేడు లో 16 జూలపల్లి లో 19 రామగుండం లో 74 అంతర్గాం 13 పాలకుర్తి లో 17 ధర్మారం మండలంలో 31 మంథని లో 42,, కమాన్ పూర్ లో 16, రామగిరి,లో 20 ముత్తారం లో 15,, ప్రభుత్వ,రేషన్ దుకాణాలు ఉన్నవని తగు పరిశీలన చేయించి ఖాళీగా ఉన్న రేషన్ షాపులకు తక్షణమే నోటిఫికేషన్ ఇప్పించి మరిన్ని కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటుకు నోటిఫికేషన్ ఇప్పించి ఎస్సీ ఎస్టీ వర్గాలకు న్యాయం చేయించవలసిందిగా కోరారు, కమిషన్ సభ్యుని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టు,, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్,కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,బొంకూరి మధు , జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపల్లి బాపయ్య , పెద్దపల్లి జిల్లా కమిటీ నాయకులు, శ్రీబూడిద సమ్మయ్య మేకల సురేష్ తదితరులు ఉన్నారు

## త్రిజ్ఞాన వేదిక ప్రబోధ సేవాసమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు దేవేందర్ రాజ్ ఆధ్వర్యంలో డీ జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ గారిని ఘనంగా సన్మానించినారు



**6బమే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** ఈరోజు స్థానిక ఫైవ్ ఇంక్లైన్ లోని మార్గదర్శి విద్యాలయంలో గోదావరిఖనికి చెంది న సీనియర్ పాత్రికేయులు డి జె ఎఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ కనుకుంట్ల రమేష్ గా రినిను శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వ రుల స్వామి వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం జరగడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారుగా 100 మంది పాల్గొన్నారు

## విద్యార్థి విద్యార్థులను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే



**6 మే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** ఎన్ టి పి సి లోని విశ్వభారతి హై స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో 538 మార్కులు వచ్చిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హై స్కూల్ డైరెక్టర్ యాదగిరి గౌడ్ మరియు ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



### రైతులెవరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి

**సిద్దిపేట జిల్లా** మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షంతో పూర్తిగా తడిసిపోయిందని, సెలెక్ట్ అయిన ప్రతి ధాన్యం కుప్పను ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వమే తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేట మార్కెట్ యాడ్ లో గత రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు పరిశీలించారు. అనంతరం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో రైతులు దోపిడీకి గురవుతున్నారని, 40 కిలోల సంచికి 8 రూపాయల హమాలీ తీసుకోవాల్సి ఉండగా పది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్న ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న మార్కెట్ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. వరి పంటనే దండగ అన్న విధంగా గత ప్రభుత్వం పరిపాలిస్తే, ధాన్యానికి మద్దతు ధర కల్పించి.... సన్న వడ్లకు బోనస్ కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే బి ఆర్ ఎస్ నాయకులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదంతో రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు రాజిరెడ్డి, రాజు, నరేష్, సురేందర్ రెడ్డి, చందు,సందీప్, ప్రదీప్ పలువురు పాల్గొన్నారు..

# త్వరితగతిన ధాన్యం తరలించాలి.

### కొనుగోలు కేంద్రాల పరిశీలనలో డిఆర్ఓ ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు



**చేగుంట,మే,6,** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు.చేగుంట మండల ంలోని ఫ్యాక్స్ , ఐకెపి కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు పరిశీలించారు. ధాన్యాన్ని, రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని . లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు.తాసిల్దార్ శ్రీకాంత్, ఏపీఎం లక్ష్మీనరసమ్మ, గిరదవారిలు జయ భారత రెడ్డి,సంతోష్ సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి రైతులు అయోమయం



**చేగుంట,మే 6,** చేగుంట మండలం లో పలు గ్రామాల్లో పెద్ద శివనూర్ చిన్న శివనూర్ పోతనపల్లి కర్నాల్ పల్లి కసానిపల్లి ఇతర గ్రామాల్లో అతి భారీ వర్షం పడి రైతులు పడడం వలన వారి వడ్లు రాలిపోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవాలని నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతైనా ఉందని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రజలు కు నష్టపరిహారం చెల్లించా లని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.పెద్ద శివ నూర్ ఏ ఈ ఓ శోభ వచ్చి పొలం దగ్గరికి వెళ్లి చూసి రాసుకోవడం జరిగింది. ప్రభుత్వపరంగా వచ్చేటట్టు చూడాలని ఏ ఈ ఓ శోభ రాసుకోవడం జరిగింది. ప్రభుత్వం ద్వారా వచ్చేటివి కచ్చితంగా వచ్చేటట్టు చూస్తామని చెప్పడం జరిగింది.రైతులు అధికారులు ఏ ఈ ఓ శోభతో పాటు రైతులు అన్నం ఆంజనేయులు మోదం నాగరాజు,తలారి కుమార్,నాగరాజు వడ్డారం, తదితరు పాల్గొన్నారు

## మెదక్ జిల్లా విద్యాధికారిని సన్మానించిన తపస్



**చేగుంట మే 6** పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా 12వ స్థానంలో నిలిచిన సందర్భంగా మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ ని సన్మానించిన తపస్. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, చేగు ంట,నార్సింగ్ మండలల అధ్యక్షులు రావు ల వెంకటేష్,స్వామి, తపస్ జిల్లా బాధ్యులు నందు, సుమతి, రేఖ, మంజులత, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు

## నార్మ్, ఇంపాక్ట్ హబ్ మధ్య కీలక ఒప్పందం



**హైదరాబాద్ మే 6 :** నార్మ్(నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్), హైదరాబాద్‌లోని ఇంపాక్ట్ హబ్ మధ్య అవగామన ఒప్పందం కుదిరింది. వివిధ వ్యవసాయ-పర్యావరణ వ్యవస్థల్లో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించే వ్యూహాత్మక భాగస్వామ్యం జరిగింది. ఈ ఒప్పందంపై నార్మ్ జాయింట్ డైరెక్టర్ గోపాల్ లాల్, ఇంపాక్ట్ హబ్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ రె.నాట్.ఎన్.సల్లగుండాల సంతకం చేశారు.సామర్థ్య నిర్మాణం, ప్రభావవంతమైన వ్యవసాయ పరిష్కారాలతో పాటు ఈ భాగస్వామ్యం మరింత స్థిరమైన, సమ్మిళిత భవిష్యత్తుకు దోహదపడే మెరుగైన వ్యాపారాల అభివృద్ధిని ప్రారంభించడానికి ప్రయత్నిస్తుందని వారు తెలిపారు. వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని భావిస్తున్నామన్నారు.వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందని భావిస్తున్నారు,వ్యవసాయ యూనివర్సిటీ మే 6 : నార్మ్(నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్మెంట్), హైదరాబాద్‌లోని ఇంపాక్ట్ హబ్ మధ్య అవగామన ఒప్పందం కుదిరింది. వివిధ వ్యవసాయ-పర్యావరణ వ్యవస్థల్లో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించే వ్యూహాత్మక భాగస్వామ్యం జరిగింది. ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని చెప్పారు.ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్ అనేది సానుకూల సామాజిక , పర్యావరణ మార్పులను పెంపొందించడానికి అంకితమైన డైనమిక్ ఆవిష్కరణ, వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ. ఇది స్టార్టప్‌లుప్రభావవంతమైన వ్యవసాయ పరిష్కారాలతో పాటు ఈ భాగస్వామ్యం మరింత స్థిరమైన, సమ్మిళిత భవిష్యత్తుకు వారు తెలిపారు. వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని భావిస్తున్నామన్నారు వారి సామాజిక ప్రభావాన్ని ముమ్మరం చేయడంలో సహాయపడటానికి రూపొందించిన లీనమయ్యే కార్యక్రమాలను అందిస్తుంది.70 దేశాలకు పైగా విస్తరించి ఉన్న గ్లోబల్ ఇంపాక్ట్ హబ్ నెట్‌వర్క్‌లో భాగంగా, ఇది స్థిరత్వం మరియు ప్రభావం ఆధారిత వెంచర్‌లకు కట్టుబడి ఉన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌లు, సంస్థలకు సహకార స్థలంగా పనిచేస్తుందని తెలిపారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్

**రాజన్న సిరిసిల్ల మే 6:** ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం రుద్ర%శీ%గి మండల కేంద్రంలోనీ రైతు వేదికలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు 7 లక్షల పై చిలుకు ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు.

# ప్రభుత్వంతో చర్చలు సఫలం

## తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వాయిదా




**హైదరాబాద్** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ నేతలు మంగళవారం చర్చలు జరిపారు. ఈ చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేసినట్లు జేఏసీ నాయకులు ప్రకటించారు. కాగా, ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. నవీన్ మిట్టల్, లోకేశ్ కుమార్, కృష్ణ భాస్కర్‌తో కూడిన ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని ఈ కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. కాగా, ప్రభుత్వంతో చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరామని చెప్పారు. కారుణ్య నియామకాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని.. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై కూడా సుదీర్ఘంగా చర్చించామని తెలిపారు.

# పోయిన మొబైల్ ని సిఈఐఆర్ ద్వారా అప్పగించిన అప్పగించిన

## పిఎస్ఐ కె,వినీత రెడ్డి

**తంగళ్ళపల్లి మే 6** నెల రోజుల క్రితం మొబైల్ ఫోన్ మిస్ అయిందని, జిల్లెల గ్రామానికి చెందిన కందుకూరి పరుశురాముల గౌడ్, తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా,సిఈఐఆర్‌పోర్టల్‌ద్వారా ఫిర్యాది పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ఈరోజు రికవరీ చేసి తంగళ్ళపల్లి కె. వినీత రెడ్డి, పిఎస్ఐ గారు ఫిర్యాదిమొబైల్‌ఫోనుతిరిగిఅప్పగించడంజరిగింది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !



**యు**ద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్దానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిపోయిన ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మోహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మోహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి.



# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

**- అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్**

**న్యూఢిల్లీ,మే6:** సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్ళుగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.

# మనసుకవి ఆచార్య ఆత్రేయ

**- నేడు జయంతి సందర్భంగా నివాళి**

**విజయవాడ,మే6:** ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు.

# అందాల పోటీలపై విమర్శలు

**• కొట్టి పారేసిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్,మే6:** హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచేవని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం



వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు.

## భారత్ లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్.. కీలక అప్ డేట్



**ముంబై:**భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ లో తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా... కెపాసిట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఎస్.సీ.సీ. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తో తమ జాయింట్ వెంచర్ కు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్.హెచ్.ఎస్.ఆర్.సీ.ఎల్) నుంచి లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్సీ (ఎల్.ఓ.ఏ) లభించిందని ప్రకటించింది.అవును... ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కు సంబంధించి కెపాసిట్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ఎస్.సీ.సీ. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ తో తమ జాయింట్ వెంచర్ కు హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్సీ లభించిందని ప్రకటించింది. జీఎస్టీ మినహా ఈ ప్రాజెక్ట్ విలువ రూ.384.72 కోట్లుగా చెబుతున్నారు.ఇదే సమయంలో తాజా ఒప్పందంలో ప్రతిష్టాత్మకమైన ముంబై అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం గుజరాత్ లోని ఆరు వేర్వేరు ప్రదేశాల్లో నిర్వహణ, సాంకేతిక కేంద్రాల రూపకల్పనతో పాటు నిర్మాణం ఉంటుందని సంస్థ ప్రకటించింది. దీంతో... ఈ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ లో ఓ కీలక పరిణామం చోటు చేసుకున్నట్లే!ఈ సందర్భంగా స్పందించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ కత్యాల్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక ముంబై %-% అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ ప్రాజెక్ట్ కోసం నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ తమకు బాధ్యత అప్పగించినందుకు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఇదే సమయంలో తమ శక్తి, సామర్థ్యాలపై వారు ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఇది తమ సంస్థ ప్రయాణంలో ఓ మైలు రాయని అన్నారు.

## ఆర్టీసీ సమ్మె వేళ అనూహ్య పరిణామాలు




**హైదరాబాద్:**తెలంగాణలో ఆర్టీసీ సమ్మె వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభం అయితే దాదాపు ఆరు వేల బస్సులు నిలిచిపోనున్నాయి. మంత్రి పొన్నం తో సంఘాల నేతల భేటీ అయ్యారు. చర్చలతోనే సమస్యల పరిష్కారం వస్తుందని సూచన చేసా రు. మరో వైపు సమ్మెకు వెళితే ఎస్మా ప్రయోగిస్తామని ఆర్టీసీ యాజమాన్యం హెచ్చరించింది. కాగా, తమ సంఘం కార్మికులు విధులకు వస్తారని టీఎంయూ నాయకుడు అశ్వత్థామరెడ్డి వెల్లడించారు. ఇటు జేఏసీ సమ్మె యథాతథమని స్పష్టం చేసారు. వందల మంది ఆర్టీసీ కార్మికులు కవాతు చేసారు. దీంతో, సమ్మె వేళ చివరి నిమిషంలో జరిగే పరిణామాల పై ఉత్కంఠ కొనసాగుతోంది.చర్చలు - సన్నాహకాలుతెలంగాణ ఆర్టీసీలో సమస్యల పరిష్కారం కోసం జేఏసీ బుధవారం నుంచి సమ్మెలోకి దిగుతోంది. సమ్మెను విజయవంతం చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా 21 సమస్యలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో ముందుగా ప్రకటించిన విధంగా సమ్మెకు దిగుతున్నామని జేఏసీ నేతలు చెబుతున్నారు. మరోవైపు.. సమ్మె వద్దని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో పలు ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ అయ్యాయి. ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రితో చర్చించాయి. సమ్మె వద్దని ప్రభుత్వం చెబుతుండగా, చేసి తీరుతామని జేఏసీ నేతలు పట్టుబడ్డారు. మరోవైపు.. సమ్మె కట్టడి చర్యల్లో భాగంగా సమ్మెకు వెళితే ఎస్మా ప్రయోగిస్తామని ఆర్టీసీ యాజమాన్యం హెచ్చరికలు జారీ చేసింది.సమస్యలపై జేఏసీ చర్చించి పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమ్మెతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. పలు సంఘాల నాయకులతో సమావేశం అనంతరం మంత్రి మట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు విని, పరిష్కరించేందుకు తనతోపాటు, ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు తెరిచే ఉంటాయన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమ, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. 16 నెలల్లో ఆర్టీసీకి ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ. 400 కోట్లు చెల్లించామని చెప్పారు. పీఎఫ్ ఆర్టీనైజేసన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ. 1039 కోట్లు చెల్లించా మన్నారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టడంతో పాటు కొత్తగా 3038 ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పారు. సమ్మెకు పట్టుబడకుండా చర్చలకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## విశాఖ మెట్రోపై ప్రభుత్వం కీలక నిర్ణయం



**విశాఖ:**ఏపీలో కీలక మైన విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఇవాళ మరో అడుగు పడింది. రాష్ట్రంలో ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖలో ప్రజా రవాణా అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికే నగరంలో మూడు కారిడార్లుగా మెట్రో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించింది. దీనికి కొనసాగింపుగా ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ప్లానింగ్,టెండర్ల ప్రక్రియ,పనుల పర్యవేక్షణ,ప్రాజెక్ట్ పూర్తి కి కన్సల్టెన్సీ ఎంపిక కోసం ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ టెండర్లు పిలిచింది.విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై వేగంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వం.. ఇవాళ పనుల కోసం టెండర్లు పిలిచింది. టెండర్లకు సంబంధించి ప్రీబిడ్ సమావేశం నిర్వహించిన ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ అందులో అభిప్రాయాలు తీసుకుంది. ఈ సమావేశానికి మొత్తం 28 దేశీయ,విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. నేరుగా సమావేశానికి హాజరైన 14 సంస్థలు,ఆన్లైన్ లో హాజరైన 8 సంస్థల ప్రతినిధులకు ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది.టెండర్లు దాఖలు చేసేందుకు జూన్ 8 వరకూ గడువు ఉంది. జూన్ 9వ తేదీన టెండర్లు ఓపెన్ చేసి కన్సల్టెన్సీని ప్రభుత్వం ఎంపిక చేయనుంది.

### వైసీపీని వాలంటీర్లు ఎలా ఓడించారంటే మాజీ మంత్రి షాకింగ్ కామెంట్స్



**అమరావతి :**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తొలిసారి అమల్లోకి తెచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 2.67 లక్షల మంది వాలం టీర్లను ప్రభుత్వం అప్పట్లో నియమి ంచింది. సంక్షేమ పథకాలను లబ్దిదారులకు మరిం త మెరుగ్గా అందించేందుకు అంటూ వీరిని జగన్ సర్కార్ నియమించింది. అయితే వీరు సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో జోక్యం చేసుకోవడంతో పాటు ప్రతీ ఎన్నికల్లో వాటి పేరు చెప్పి లబ్దిదారుల ఓట్లు వైసీపీకి పడేలా చూసేవారు. కానీ గత ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి హ్యాండ్ ఇచ్చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ విజయానికి వాలంటీర్లు ఉపయోగపడలేదనే అంశంలో అందరికీ క్లారిటీ ఉంది. కానీ వైసీపీ నేతలు మాత్రం వాలంటీర్లకు కూటమి సర్కార్ అన్యాయం చేసిందని ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు. కానీ తొలిసారి తమ పార్టీ వైసీపీకి సైతం వారు ఉపయోగపడలేదని, వారి వల్లే తాము ఓటమి పాలైనట్లు జగన్ మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తొలిసారి వ్యాఖ్యానించారు. వాలంటీర్ల వల్ల వైసీపీ ఓలా ఓడిపోయిందో ఆయన తాజాగా జరిగిన అనకాపల్లి వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో వెల్లడించారు.వైసీపీ హయాంలో తాము ఎన్నో సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారానే అమలు చేశామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. అయినా ఎన్నికల్లో వాలంటీర్ల వల్లే ఓడిపోయామని చెప్పుకొచ్చారు. ఎన్నికల సమయంలో వాలంటీర్లు రాజీనామా చేస్తే అధికారంలోకి వచ్చాక తిరిగి వారిని తీసుకుంటామని చెప్పామని, అయినా చాలా మంది రాజీనామా చేయకుండా ఉండిపోయారన్నారు. వారంతా గెజిటెడ్ ఉద్యోగుల్లా వ్యవహరించారన్నారు.అదే సమయంలో చంద్రబాబు పట్టించుకోలేదన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 కేసులో తొలి అరెస్టు సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్



**అమరావతి :** అయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులుకు మరిన్ని చిక్కులు ఎదురుకానున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన పీఎస్సార్ కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారారని ప్రచారం జరుగుతోంది. దీంతో సినీనటి కాదంబరి జెత్వానీని అక్రమంగా నిర్బంధించారనే కేసులో పీఎస్సార్ ను పోలీసులు అరెస్టు చేశారు. దీంతో దేశంలోనే జైలుకు వెళ్లిన తొలి డీజీ స్థాయి అధికారిగా తీవ్ర అవమానాన్ని ఎదుర్కొన్నారు. ఇక ఆయనపై మరో కేసు కూడా తెరపైకి తెచ్చిన ప్రభుత్వం.. అందులో ఏ2 నిందితుడిని మంగళవారం హైదరాబాదులో అరెస్టు చేసింది.ఏపీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో అవకతవకలకు పాల్పడ్డారని సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ఆంజనేయులుపై ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఏ1 నిందితుడిగా ఆయనపై అభియోగాలు మోపిన ప్రభుత్వం.. కేసు దర్యాప్తులో భాగంగా ఏ2 నిందితుడిగా హైదరాబాదుకు చెందిన కామ్ సైన్ మీడియా డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ ను గుర్తించింది. గ్రూప్-1 పరీక్ష పేపర్ల డిజిటల్ మూల్యాంకనాన్ని కామ్ సైన్ సంస్థే చేపట్టింది. దీంతో ఐపీఎస్ అధికారి పీఎస్సార్ తో కలిసి అవకతవకలకు పాల్పడినట్లు కామ్ సైన్ డైరెక్టరు మధుసూదన్ పై కేసు నమోదు చేసింది.సోమవారం విజయవాడ నుంచి హైదరాబాదు వచ్చిన పోలీసులు కామ్ సైన్ సంస్థ కార్యాలయంలో సోదారుల చేశారు. డైరెక్టర్ మధుసూదన్ ను సుదీర్ఘం ప్రశ్నించారు. అనంతరం మంగళవారం ఉదయం మధుసూదన్ ను అరెస్టు చేసి విజయవాడకు తరలిస్తున్నారు. గ్రూప్-1 కేసులో మధుసూదన్ తొలి అరెస్టుగా చెబుతున్నారు. దీంతో సీనియర్ ఐపీఎస్ పీఎస్సార్ ను కూడా అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు.కరోనా సమయంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనాన్ని మాన్యువల్ పద్ధతితోపాటు డిజిటల్ పద్ధతిలోనూ చేపట్టారు. ఒకే పరీక్షకు రెండు సార్లు మూల్యాంకనం చేయడంపై అభ్యర్థులు అప్పట్లోనే కోర్టులో కేసు వేశారు. తమకు కావాల్సిన వారి కోసమే ఇలా రెండుసార్లు మూల్యాంకనం చేశారని నిరుద్యోగ అభ్యర్థులు అప్పట్లో కేసు వేశారు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయంపై ఫోకస్ పెట్టి కేసు నమోదు చేసింది. డిజిటల్ మూల్యాంకనం చేసినందుకు గాను కామ్ సైన్ సంస్థకు రూ.1.14 కోట్లు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. సంస్థ డైరెక్టరు మధుసూదన్ ను ఏ2 నిందితుడిగా అభియోగాలు మోపారు. సోమవారం హైదరాబాదులోని పంచవటి కాలనీలో మధుసూదన్ కార్యాలయానికి వచ్చిన పోలీసులు సుదీర్ఘంగా ప్రశ్ని ంచారు. అప్పట్లో ఏపీపీఎస్సీలో ఏం జరిగింది? ఏపీపీఎస్సీ కార్యాలయంలో కాకుండా ప్రైవేటు రిసార్ట్స్ లో మూల్యాంకనం ఎందుకు చేశారు? అనే ప్రశ్నలు వేసినట్లు చెబుతున్నారు. డిజిటల్ మూల్యాంకనానికి వినియోగించిన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర డాక్యుమెంట్లను స్వాధానం చేసుకున్నారని అంటున్నారు. విచారణ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

## పాక్ పై భారత్ యుద్ధం సంచలన విషయం చెప్పిన మాజీ దౌత్యవేత్త



**న్యూఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ మధ్య పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో సరిహద్దు వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాన్ని మీరుతుంది పాకిస్థాన్. మరోపక్క జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులను ఏరివేసే పనిలో భారత సైన్యం బిజీగా ఉంది. ఈ సమయంలో పాకిస్థాన్ పై భారత్ ఎప్పుడు దాడి చేసేది చెబుతున్నారు ఆ దేశ మాజీ దౌత్యవేత్త.అవును... పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్ పై భారత్ ఏ క్షణమైన యుద్ధం ప్రకటించే అవకాశాలున్నాయనే చర్చ బలంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో.. 1971 తర్వాత భారత్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా... బుధవారం అన్ని రాష్ట్రాల్లోనూ సివిల్ మాక్ డ్రిల్స్ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే పాక్ మాజీ దౌత్యవేత్త సంచలన ట్వీట్ చేశారు.ఇందులో భాగంగా... రష్యా విక్టరీ డే (మే9) తర్వాత పాకిస్థాన్ పై భారత్ దాడి చేసే అవకశం ఉందని పాక్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో.. 10, 11 తేదీలలో దాడి చేసే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో.. ఈ ట్వీట్ సంచలనంగా మారింది.మరోవైపు.. పాకిస్థాన్ పై దాడి చేసేందుకు భారత్ సిద్ధమవుతోందని అంటున్నారు. ఈ వారాంతంలో ఎప్పుడినా పాక్ పై భారీ స్థాయిలో భారత్ "ఆపరేషన్" చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. యుద్ధ సన్నద్ధతను సరి చూసుకునేందుకు బుధవారం మాక్ డ్రిల్స్ నిర్వహించాల్సిందిగా రాష్ట్రాలను ఆదేశించింది.

ఇదే సమయంలో యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హెూంశాఖ నేడు కీలక సమీక్ష చేపట్టింది! రేపటి మాక్ డ్రిల్స్ దృష్ట్యా పలు రాష్ట్రాల అధికారులతో హెూంశాఖ మంగళవారం సమావేశం చేపట్టింది. ఈ మేరకు హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష జరిగింది! సుమారు 244 జిల్లాల్లో మాక్ డ్రిల్స్ కు సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమీక్షించారు!కాగా.. 1971 తర్వాత భారత్ లో ఇలాంటి డ్రిల్స్ జరగనుండటం ఇదే తొలిసారి! నాడు కూడా పాక్ తో యుద్ధం నేపథ్యంలోనే ఈ తరహా చర్యలు తీసుకున్నారు. డ్రిల్స్ లో భాగంగా వాయుదాడుల సైరన్ లు మోగించి అప్రమత్తం చేస్తారు. ప్రజలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు చేపడతారు.ఈ నేపథ్యంలోనే రష్యా విక్టరీ డే (మే9) తర్వాత పాకిస్థాన్ పై భారత్ దాడి చేసే అవకాశం ఉందని పాక్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ ట్వీట్ చేశారు. 10, 11 తేదీలలో దాడి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## 2027లో జగన్ పాదయాత్ర 2.0 ఎలా ఉండబోతోంది



**విశాఖపట్నం:**2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) వేగంగా కోలుకుంది. ఆరునెలలకే జగన్ బయటకొచ్చి కూటమి ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెట్టారు. గత ఐదేళ్లుగా తిరుగులేని మెజారిటీతో (151 స్థానాలు) ప్రభుత్వాన్ని నడిపిన వైసీపీ, మొన్నటి ఎన్నికల్లో కనీసం ప్రధాన ప్రతిపక్ష హెూదాను కూడా దక్కించు కోలేకపోవడం ఆ పార్టీ శ్రేణులకు, నాయకత్వానికి ఊహించని పరిణామం. ఈ భారీ ఎదురుదెబ్బ నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంకా పూర్తిగా తేరుకోలేదని, ఎక్కువ కాలం బెంగళూరులోని తన నివాసంలోనే గడుపుతూ, అప్పుడప్పుడు మాత్రమే తాడేపల్లిలోని పార్టీ కార్యాలయానికి వస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో, పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపడం, భవిష్యత్ కార్యాచరణపై ఒక సంకేతం ఇవ్వడం లక్ష్యంగా, ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం ఒక ఆసక్తికరమైన మరియు ముఖ్యమైన ప్రకటన చేశారు. రాబోయే కొద్ది సంవత్సరాల్లో పార్టీ ఎలా ముందుకు సాగాలో వివరిస్తూ, 2027లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక భారీ పాదయాత్రను చేపట్టనున్నారని, అది గతంలో ఆయన చేపట్టిన "ప్రజా సంకల్ప యాత్ర" తరహాలో, "2.0 పాదయాత్ర" స్థాయిలో ఉంటుందని ఆయన వెల్లడించారు.

- విశాఖలో అమర్నాథ్ వ్యాఖ్యలు - శ్రేణులకు భరోసావిశాఖపట్నంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాబోయే ఐదేళ్ల కాలాన్ని పార్టీ శ్రేణులు ఎలా ఎదుర్కోవాలో దిశానిర్దేశం చేసే ప్రయత్నం చేశారు. ఎన్నికల ఓటమి తర్వాత నిరాశలో ఉన్న కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా ఆయన ప్రసంగం సాగింది. ఐదేళ్లు అంటే ఎంతో కాలం కాదని, "ఇలా కళ్లు మూసి తెరిచేలోగా" గడిచిపోతాయని ఆయన అన్నారు. ఇప్పటికే ఏడాది గడిచిపోయిందని, ఇంకా నాలుగు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తు చేశారు. ఈ నాలుగు సంవత్సరాలు ఓపికతో, పట్టుదలతో, కష్టపడి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది ఖచ్చితంగా వైసీపీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మాట తాను సొంతంగా చెబుతున్నది కాదని, స్వయంగా జగన్ మోహన్ రెడ్డినే చెప్పారని ఆయన కార్యకర్తలకు తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గతంలో ఏమైనా అన్యాయం జరిగి ఉంటే, ఈసారి తప్పకుండా గుర్తింపుతో పాటు న్యాయం జరుగుతుందని కూడా ఆయన భరోసా ఇచ్చారు.- 2027 టార్గెట్: పాదయాత్ర 2.0 ప్రణాళి కఅమర్నాథ్ ప్రసంగంలో అత్యంత కీలకమైన, రాజకీయంగా చర్చనీయాంశమైన అంశం వైఎస్ జగన్ పాదయాత్రపై చేసిన ప్రకటన. గత 11 నెలలుగా రాష్ట్రంలో కూటమి పాలనను చూసిన తర్వాత, ప్రజలు జగన్ పాదయాత్ర ఎప్పుడు మొదలెడతారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తాను గమనించానని గుడివాడ పేర్కొన్నారు. ఇదే క్రమంలో, "2027 వస్తే... జగనన్న పాదయాత్ర 2.0 ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను చేపట్టాల్సిన బాధ్యత స్వయ ంగా జగన్ పైనే ఉందని కూడా గుడివాడ వ్యాఖ్యానించడం గమ నార్హం. 2017 నవంబర్ 6న ప్రారంభించి, 2019 జనవరి 9 వరకు దాదాపు 3,648 కిలోమీటర్లు సాగిన వైఎస్ జగన్ "ప్రజా సంకల్ప యాత్ర" 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయానికి ఒక ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తారు. ప్రజల్లోకి నేరుగా వెళ్లడం, వారి సమస్యలను వినడం, పార్టీ సిద్ధాంతాలను వివరించడం ద్వారా జగన్ ప్రజలకు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత, పార్టీని తిరిగి బలోపేతం చేసుకోవడానికి, ప్రజలతో అనుబంధాన్ని పునరుద్ధరించుకోవడానికి పాదయాత్ర మళ్ళీ ఒక ముఖ్యమైన సాధనంగా వైసీపీ భావిస్తున్నట్లు గుడివాడ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. 2027 ను టార్గెట్ చేయడం ద్వారా, ఎన్నికలకు సుమారు రెండు సంవత్సరాల ముందుగా పాదయాత్ర ప్రారంభించి, సుదీర్ఘ ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది.

## దుబాయ్ లో భారతీయ బిలియనీర్ కు దేశ బహిష్కరణ



**దుబాయ్ :**యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో ప్రముఖ వ్యాపారవేత్తగా పేరొందిన ఇండియన్ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నీ కటకటాలపాలయ్యారు. మనీలాండరింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో దోషిగా తేలడంతో కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఇదే సమయంలో.. రూ.కోటి జరిమానాతో పాటు ఆస్తుల స్వాధీనానికి కోర్టు ఆదేశించింది.అవును... దుబాయ్ లో ఇండియన్ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నీకి అక్కడ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఇదే సమయంలో జైలు శిక్ష పూర్తైన తర్వాత దేశం నుంచి బహిష్కరించాలని తీర్పు వెలువరించింది. షెల్ కంపెనీలు, ఫోర్జరీ ఇన్ వాయిస్ లతో 150 మిలియన్ దిర్హమ్ లు (సుమారు రూ.340 కోట్లు) మనీలండరింగ్ కు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువె త్తాయి.ఆ.ఎస్.జీ. ప్రాపర్టీ డెవలప్మెంట్ కంపెనీ వ్యవస్థాపకుడు అయిన సాహ్నీ.. ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ క్రమంలో అతనితో పాటు మరికొందరిపైనా కేసు నమోదైంది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ఆర్థిక మోసాల ఆరోపణల్లో నిజమున్నట్లు తేల్చింది. ఈ నేపథ్యంలో తాజాగా తీర్పు వెలువరించింది.ఇందులో భాగ ంగా... బల్వీందర్ కు ఐదేళ్ల జైలు శిక్ష ఖరారు చేసింది. భార తీయ కరెన్సీలో సుమారు రూ.1.14 కోట్లు జరిమానా విధిం చింది. ఇదే సమయంలో 150 మిలియన్ దిర్హమ్ లు (సుమారు రూ.340 కోట్లు) విలువైన ఆస్తులను జప్తు చేయాలని ఆదేశి ంచింది. శిక్ష పూర్తైన అనంతరం దేశం నుంచి పంపిం చేయాలని స్పష్టం చేసింది.కాగా రాజ్ సాహ్నీ గ్రూప్ (ఆర్. ఎస్.జీ) పేరుతో ప్రాపర్టీ డెవలప్మెంట్ కంపెనీని స్థాపించారు బల్వీందర్. ఈయ నకు దుబాయ్ స్పోర్ట్స్ సిటీలో ఖరీదైన ఇళ్లు, కమర్షియల్ కా ంప్లెక్స్ లు, ఫైవ్ స్టార్ హెూటల్ వంటి పలు ఆస్తులు ఉన్నాయి. ఈయన కంపెనీ దుబాయ్ తో కార్యకలాపాలు సాగిస్తోంది.

## ఎర్రకోట ఒక్కటేనా తాజ్ వద్దామొఘల్ వారసురాలికి సుప్రీం షాక్



**న్యూఢిల్లీ:**మొఘల్ వారసురాలికి దేశ అత్యున్న న్యాయస్థానం సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఆమె దాఖలు చేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఎర్రకోటను తనకు అప్పగిం చాలని మొఘల్ చక్రవర్తుల వారసురాలు చేసిన అభ్యర్థనను తోసి పుచ్చటమే కాదు.. ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ఎర్రకోట మాత్రమే సరిపోతుందా? తాజ్ మహల్.. ఫతేపూర్ సిక్రీ వద్దా?' అంటూ ప్రశ్నిం చింది. చిట్టచివరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్ 2 మునిమనమడు బెదర్ భక్త భార్య సుల్తానా బేగం సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఎర్రకోటను తనకు అప్పగించాలని ఆమె కోరారు. ఎర్రకోటకు అసలైన యజమానులైన మొఘల్ చక్రవర్తుల ప్రత్యక్ష వారసురాలు అనే కారణంతో దాన్ని తనకు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు.ఆమె.. కోల్ కతా సమీపంలోని హౌరాలో నివసిస్తున్నారు.ఈ పిటిషన్ పై దిగ్భ్రాంతికి గురైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పందిస్తూ.. 'ఎర్రకోట మాత్రమే ఎందుకు? ఫతేపూర్ సిక్రీ.. తాజ్ మహల్ ను కూడా ఎందుకు అడగట్లేదు? మీరు దీని గురించి వాదించాలనుకుంటున్నారా? అని ప్రశ్నిస్తూ.. పిటిషన్ ను కొట్టేశారు. ఒకవేళ కుదరదంటే దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం తనకు ఆర్థిక సాయం చేయాలని కోరారు. అయితే.. ఈ తరహా అంశాలతో కోర్టు గడప ఎక్కటం ఇదేమీ మొదటిసారి కాదంటున్నారు.గతంలోనూ సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త మొఘల్ వారసుడని.. బహదూర్ షా వారసుడిగా ప్రభుత్వం 1960లలోనే గుర్తించినట్లుగా పేర్కొన్నారు. ఆయా అంశాల్ని ప్రస్తావిస్తూ.. 2021లో ఎర్రకోటను తనకు అప్పగించాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన ఢిల్లీ హైకోర్టు వెల్లడించారు.

# పిట్ట కథలు చెప్పొద్దు" తమ్ముడిపై మాజీ ఎంపీ కేశినేని సెటైర్లు

**బెజవాడ :**బెజవాడ బ్రదర్స్, సిట్టింగ్ ఎంపీ కేశినేని శివనాథ్, మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ మధ్య పోరు మరింత ముదిరింది. సోషల్ మీడియా వేదికగా ఎంపీ కేశినేని శివనాథ్ అలియాస్ చిన్నిపై మాజీ ఎంపీ కేశినేని నాని తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 22న మొదలుపెట్టిన ఈ యుద్ధం నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. తనను జగన్ గూఢాచారిగా పేర్కొంటూ ఎంపీ చిన్ని విమర్శలను తిప్పికొడుతూ తాజాగా మరో పోస్టు పెట్టారు మాజీ ఎంపీ నాని. ఏప్రిల్ 22న తన ఫేస్ బుక్ అకౌంటు ద్వారా ఎంపీ కేశినేని చిన్నిపై మాజీ ఎంపీ నాని తీవ్ర ఆరోపణలు చేస్తూ యుద్ధం మొదలు పెట్టారు. అప్పటి నుంచి రోజూ ఏదో ఒక పోస్టు ద్వారా తమ్ముడిని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇద్దరూ సొంత అన్నదమ్ములైనా, వారి మధ్య రాజకీయంగా, కుటుంబ పరంగా తీవ్ర విభేదాలు ఉన్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో తమ్ముడి చేతిలో ఓడిపోయిన మాజీ ఎంపీ కేశినేని నాని కొంతకాలంగా సైలెంటుగా ఉన్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇక గత పదిహేను రోజులుగా ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా విజయవాడ ఎంపీపై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తుండటం చర్చనీయాంశమవుతోంది. విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ పేరిట ఎంపీ కేశినేని చిన్ని అనుచరులు సతీశ్ అబ్బూరి, మరికొందరు కలిసి 60 ఎకరాలు కొల్లగొట్టారని, డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్న 'ఉర్సా క్లస్టర్స్ ప్రైవేటు లిమిటెడ్' ఒక ఊరు పేరు లేని సంస్థ అంటూ తొలుత మాజీ



ఎంపీ నాని ఆరోపించారు. ఈ విషయంలో నాని విమర్శలు చేసిన తర్వాతే ప్రధాన ప్రతిపక్షం రంగంలోకి దిగి రచ్చరచ్చ చేసింది. ఈ వివాదం సర్దుమణిగిందని అనుకుంటుండగా, తాజాగా ఏపీ లిక్కర్ స్కాంలో విజయవాడ ఎంపీకి సంబంధాలు ఉన్నయంటూ ఆరోపించారు. దీనిపై ఎంపీ కేశినేని స్పందిస్తూ తన సోషల్ మీడియా ఖాతాలో సోదరుడు, మాజీ ఎంపీపై కౌంటర్ అటాక్ చేశారు. నీ నీతిమాలిన ఆరోపణలకు స్పందించిల్చిన అవసరం లేదు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు, మా పార్టీ క్యాడర్ కు స్పష్టత ఇవ్వడం కోసం , వెన్ను పోటుదారుడు, నయవంచకుడు, నమ్మక ద్రోహీ, జగన్ రెడ్డికి గూఢచారిగా పని చేసిన వ్యక్తివి నువ్వు...నేడు పనిగట్టుకుని చేసే పనికిమాలిన పసలేని ఆరోపణలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. నేను క్రియాశీల రాజకీయాల్లో అడుగు పెట్టడానికి ముందు మా సంస్థకు చెందిన ఆస్తి సరిహద్దులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంస్థకు చెందిన స్థలం వుండటం కారణంగా సంయుక్తంగా నిర్మాణం చెపడ్డానికి 2021లో రిజిస్టర్ అయిన సంస్థ. అందుకు సంబంధించిన వివరాలు పబ్లిక్ డొమైన్ లో అందరికి అందుబాటులో వుండేవే. క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగు పెట్టాలని నిర్ణయం తీసుకున్న తర్వాత కసిరెడ్డి సంస్థతో ఎటువంటి నిర్మాణాలు జరపకుండా ఆనాడే నిర్ణయం తీసుకోడం జరిగింది. ఆ నిర్ణయం కారణంగా ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. అమెరికా, దుబాయ్ కంపెనీలు అంటూ నానీ సృష్టించన ఫేక్ కంపెనీలను నిరూపించాల్సిన భాధ్యత, నాపై ఆరోపణలు చేసిన వారిపైనే ఉంటుంది. జగన్ రెడ్డి లాంటి కాలకేయుడు పాలనలో కన్నతల్లి లాంటి పార్టీని వెన్ను పోటు పొడిచి, జె గ్యాంగ్ తో కుట్రపన్ని ఈ సదరు 'పెద్ద' చిమ్మిన విషం ప్రజలు , పార్టీ మరువలేదు. నీలో సత్తావుంటే నాకు కసిరెడ్డికి మధ్య ఆర్థిక లావాదేవీలను నిరూపించు. లేదంటే ఉత్తరాల పేరుతో ఉత్త చెత్త కట్టిపెట్టు..." అంటూ ఎంపీ సుదీర్ఘ పోస్టు రాశారు. ఇక ఎంపీ కేశినేని చిన్ని విసిరిన సవాల్ కు ఈ రోజు మాజీ ఎంపీ కేశినేని నాని స్పందించారు. "దొరా నువ్వు ఎన్ని "పిట్ట కథలు " చెప్పినా బుకాయించినా నువ్వు రాజ్ కెసిరెడ్డి కలసి 2019 డిసెంబర్ నుండి మద్యం కుంభకోణం సొమ్ములు నీకు నీవారికి సంబంధించిన దాదాపు 56 డొల్ల కంపెనీల ద్వారా దేశ విదేశాలకు దారి మళ్లించిన విషయం యదార్థం !!! అంటూ ముక్తాయించారు. దీంతో ఇద్దరు సోదరుల మధ్య ఫైట్ పీక్స్ కు చేరుకున్నట్లు కనిపిస్తోంది.

# దేశద్రోహ 'సోషల్'గాళ్లపై యాక్షన్ కు రంగం సిద్ధం



**హైదరాబాద్:**దేశ సార్వభౌమత్వానికి, భద్రతకు ముప్పు వాటిల్లేలా వ్యవహరించే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు.. వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ఆదేశించింది. పహల్గామ్ ఉగ్రదాడి వంటి సున్నితమైన పరిస్థితుల్లో కొన్ని సోషల్ మీడియా వేదికలు హింసను ప్రేరేపిస్తూ, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల ప్యానెల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే నేతృత్వంలోని ఈ ప్యానెల్, అలాంటి ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించాలని కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖకు స్పష్టమైన సూచనలు చేసింది.– పహల్గామ్ దాడి నేపథ్యంలో ఆందోళనలుజమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన దుర్భేదకరమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటన అనంతరం, పలు సోషల్ మీడియా వేదికలపై దేశ వ్యతిరేక పోస్టులు, విద్వేషపూరిత ప్రచారాలు పెరిగిపోయాయని పార్లమెంటరీ ప్యానెల్ గుర్తించింది. ఉగ్రదాడి ద్వారా ఏర్పడిన పరిస్థితులను ఆసరాగా చేసుకుని, కొందరు వ్యక్తులు.. వేదికలు సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని సమాజంలో అలజడి ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం చేశాయని ప్యానెల్ ఆరోపించింది. ఇది దేశ భద్రతకు పెను సవాలుగా పరిణమించిందని, తక్షణమే దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది.– ప్యానెల్ కీలక సూచనలు:దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు మరియు ఇన్ఫ్లుయెన్సర్లను గుర్తించి, వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రతలకు భంగం కలిగించే ఎటువంటి కార్యకలాపాలనైనా ఉపేక్షించకూడదు. పహల్గామ్ వంటి సున్నితమైన ఘటనల సమయంలో హింసను, విద్వేషాన్ని ప్రేరేపించే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించాలని ప్యానెల్ ఐటీ మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసింది. దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వేదికలకు ఎటువంటి అనుమతి ఉండకూడదని స్పష్టం చేసింది. దేశ వ్యతిరేక ప్రచారంలో పాల్గొనే వ్యక్తులు, ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వారిపై తగిన కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం శిక్షించాలి. సోషల్ మీడియా స్వేచ్ఛను దుర్వినియోగం చేసే వారిపై నిఘా ఉంచాలి. తమ ప్లాట్‌ఫామ్‌లలో దేశ వ్యతిరేక, హింసను ప్రేరేపించే కంటెంట్ వ్యాప్తి చెందకుండా సోషల్ మీడియా కంపెనీలు బాధ్యత వహించాలి. ఇందుకోసం పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఆయా కంపెనీలు కూడా చర్యలు తీసుకోవాలి. దేశ ప్రయోజనాలను కాపాడటానికి సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. సోషల్ మీడియా ద్వారా జరిగే దుష్ప్రచారాన్ని, తప్పుడు సమాచారాన్ని గుర్తించి, అరికట్టడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి:పార్లమెంటరీ ప్యానెల్ చేసిన ఈ సిఫార్సులు కేంద్ర ప్రభుత్వంపై సోషల్ మీడియా నియంత్రణ విషయంలో ఒత్తిడిని పెంచుతున్నాయి. దేశంలో పెరుగుతున్న డిజిటల్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం నేపథ్యంలో, వీటి ద్వారా జరిగే దుర్వినియోగాన్ని అరికట్టడానికి పటిష్టమైన చట్టాలు, నిబంధనలు అవసరమని చాలా కాలంగా చర్చ జరుగుతోంది. పహల్గామ్ ఘటన ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది.దేశ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సోషల్ మీడియా వేదికలుమరోసారి గుర్తు చేసింది

# సమాజం ఏమనుకున్నా పర్లేదు నో మ్యారేజ్ బిఫోర్ 30

**హైదరాబాద్:**ఏంటి నువ్వు ఇంకా పెళ్లి చేసుకోలేదా.. ?.. 30 ఏళ్లు దాటిన చాలా మంది యువతీయువకులు తరచూ ఎదుర్కొనే ప్రశ్న ఇది. ఒకప్పుడు 20ల్లోనే పెళ్లిళ్లు కామన్ గా జరిగేవి. కానీ, నేటి తరం ఆలోచనల్లో చాలా మార్పులు సంభవించాయి. పోటీ ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని, ఆర్థికంగా స్థిరపడి ఉన్నత జీవితం గడపాలని నేటి యువత బలంగా కోరుకుంటుంది. ఈ క్రమంలో వారు కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుంటున్నారు. ఉన్నత విద్యను పూర్తి చేయడం, ఆ తర్వాత మంచి ఉద్యోగాన్ని సాధించడం వారి ప్రాధాన్యతల్లో ముఖ్యమైనవి. ఈ ప్రయాణంలో చాలా మందికి 30ఏళ్లు దాటిపోతున్నాయి. అంతేకాకుండా సరైన లైఫ్ పార్టనర్ దొరక్కపోవడం, పెళ్లి తర్వాత వచ్చే బాధ్యతలు, ముఖ్యంగా భాగస్వామితో గొడవలకు భయపడడం వంటి కారణాల వల్ల కూడా కొందరు పెళ్లిని వాయిదా వేస్తున్నారట. మారిన సామాజిక పరిస్థితులు, వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలు కూడా పెళ్లి వయస్సును పెంచేస్తున్నాయి. నేటి యువత తమ కెరీర్ ను చాలా సీరియస్ గా తీసుకుంటుంది. మంచి చదువులు చదువుకుని, ఐదంకెల జీతం వచ్చే



ఉద్యోగాన్ని సాధించడం వారి మొదటి లక్ష్యం. ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలని చాలా మంది భావిస్తున్నారు. తమ కాళ్లపై తాము నిలబడాలనే తపన, సమాజంలో ఒక మంచి గుర్తింపు సంపాదించాలనే కోరిక వారిని పెళ్లిని ఆలస్యం చేసేలా చేస్తున్నాయి. ఒక మంచి కెరీర్ ఉంటేనే జీవితం సుఖంగా ఉంటుందని వారు నమ్ముతున్నారు. పెళ్లి అనేది జీవితంలో ఒక కీలక నిర్ణయం. అందుకే చాలా మంది యువతీయువకులు తమకు సరిపోయే లైఫ్ పార్టనర్ కోసం ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. అంతేకాకుండా లవ్ మ్యారేజీల సంఖ్య పెరుగుతుండటంతో, ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్న తర్వాతే పెళ్లి బంధంలోకి అడుగు పెట్టాలని వారు భావిస్తున్నారు. తొందరపడి పెళ్లి చేసుకుని తర్వాత భాదపడే కంటే అర్థం చేసుకునే లైఫ్ పార్టనర్ కోసం వేచి ఉండడమే బెటర్ అనుకుంటున్నారు. కొంతమంది యువత పెళ్లి తర్వాత ఉండే బాధ్యతలకు భయపడుతున్నారు. ప్రస్తుతం ఇద్దరూ జాబ్ చేయాల్సిన పరిస్థితులు రావడంతో తమ కాళ్ల మీద తాము నిలబడ్డామనే సెల్ఫ్ కాన్ఫిడెన్సులో మాట పడని నైజం పెరుగుతోంది. దీంతో చిన్న వివాదాలు కాస్త విడాకుల వరకు వెళ్తున్నాయి. కుటుంబ కలహాల గురించి వినడం వంటి కారణాల వల్ల పెళ్లి అంటేనే ఒక రకమైన భయం వారిలో నెలకొంటోంది. తమ ఫ్రీడమ్ కు భంగం కలుగుతుందనే భావన కూడా కొందరిలో ఉంటుంది. అందుకే, పెళ్లి చేసుకోవడానికి వారు వెనుకాడుతున్నారు. 30 ఏళ్లు దాటినా పెళ్లి చేసుకోకపోతే సమాజం నుంచి వచ్చే ఒత్తిడి కూడా కొంతమందిపై ఉంటుంది. బంధువులు, స్నేహితులు "ఇంకెప్పుడు పెళ్లి?" అని అడుగుతూ ఉంటారు. ఇరుగుపొరుగు వాళ్ల ఒత్తిడిని తట్టుకోలేక కొందరు అయిష్టంగానే పెళ్లికి ఒప్పుకుంటారు.

# పసిడి పంట పండింది ఆర్బీఐ వద్ద రికార్డు స్థాయిలో బంగారం నిల్వలు



**హైదరాబాద్:**భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన బంగారు నిల్వల విషయంలో దూసుకుపోతుంది. తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఆర్బీఐ వద్ద ఉన్న మొత్తం పసిడి నిల్వలు ఏకంగా 879.59 టన్నులకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2024–25)లో రిజర్వ్ బ్యాంక్ భారీగా 57 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడం విశేషం. అంతర్జాతీయంగా ఆర్థిక అస్థిరతలు, పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సమయంలో బంగారం ధర ఏకంగా 30 శాతం పెరగడం గమనార్హం. ఆర్బీఐ వద్ద ఉన్న ఈ భారీ బంగారు నిల్వల వివరాల్లోకి వెళితే.. అత్యధికంగా 511.99 టన్నుల బంగారం దేశీయంగా భద్రంగా ఉంది. ఇకపోతే, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్మెంట్స్ వద్ద 348.62 టన్నుల బంగారం సురక్షితమైన కస్టడీలో ఉంది. అంతేకాకుండా, గోల్డ్ డిపాజిట్ల రూపంలో మరో 18.98 టన్నుల బంగారం ఆర్బీఐ కలిగి ఉంది. బంగారం కొనుగోలుకు కారణాలేంటి? ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి. డాలర్ విలువలో హెచ్చుతగ్గులు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు వంటి కారణాల వల్ల బంగారం ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావిస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరిగిన సమయంలోనూ బంగారం తన విలువను కాపాడుకుంటుంది. ఇదే సమయంలో ఆర్బీఐ కూడా ఇదే వ్యూహంతో ముందుకు సాగుతోంది. కరెన్సీ విలువల్లో ఒడిదుడుకులు, అంతరా జ్జీయంగా నెలకొన్న అనిశ్చితుల నుంచి తమ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవడానికి బంగారం నిల్వలను పెంచుకోవడం మంచి రక్షణగా ఆర్బీఐ భావిస్తోంది. భారతదేశం స్థానం ఎంత? ప్రపంచంలో అత్యధికంగా బంగారు నిల్వలు కలిగిన దేశాల జాబితాలో భారత్ ప్రస్తుతం ఏడోస్థానానికి చేరుకుంది. 2015లో పదో స్థానంలో ఉన్న భారత్, గత కొన్నేళ్లుగా తన నిల్వలను గణనీయంగా పెంచుకుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. డాలర్ విలువలో స్థిరత్వం లేకపోవడం కూడా ఆర్బీఐ బంగారంపై దృష్టి సారించడానికి ఒక ముఖ్య కారణం. బంగారం డాలర్‌తో పోలిస్తే మరింత స్థిరమైన విలువను కలిగి ఉంటుంది. ముమ్ముందు ఎలా ఉండబోతోంది? బంగారం ధరలు రానున్న రోజుల్లో కూడా స్థిరంగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో ఆర్బీఐ వంటి సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను మరింత పెంచుకునే అవకాశం ఉంది. ఇది దేశ చేకూర్చే అంశం.

# ఏపీకి సీప్లేన్.. తొలిదశలో 8 రూట్లు అవేమంటే

**అమరావతి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సరికొత్త ఇమేజ్ క్రియేట్ చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కొత్త తరహా ప్రాజెక్టుల వైపు ఫోకస్ చేస్తోంది. ఓవైపు అంతర్జాతీయ స్థాయిలో అమరావతి.. మరోవైపు పర్యాటక రంగానికి పెద్దపీట వేయటంతో పాటు.. సాంకేతికంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా చేస్తున్న ప్రయత్నాల సంగతి తెలిసిందే. తాజాగా ఏపీఏడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ) రాష్ట్రంలో ఎనిమిది ప్రాంతాల్లో వాటర్ ఏరో డ్రోమ్ ల ఏర్పాటు దిశగా



అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన పీజబులిటీ స్టడీ.. ప్రాజెక్టు రిపోర్టు తయారీకి రెండు సంస్థలు ఆసక్తి చూపాయి. వాటిల్లో ఒక దానికి ఎంపిక చేయనున్నారు. తొలి దశలో పర్యాటక.. ఆధ్యాత్మిక ప్రాంతాల్ని కలిపేలా 8 ప్రాంతాల్లో వాటర్ ఏరో డ్రోమ్ లను డెవలప్ చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. అరకు నుంచి తిరుపతి వరకు ప్రతిపాదించిన 8 లొకేషన్ల మధ్య మొత్తం 1018 కి.మీ. సీప్లేన్ నడిపేలా రూట్లను ప్రతిపాదించారు.

# తెలంగాణలో సరస్వతీ పుష్కరాలు, ప్రత్యేకతలు



**కాళేశ్వరం:**సరస్వతీ పుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15వ తదీ నుంచి 26వ తేదీ వరకు తెలం గాణలోని కాళేశ్వరం ఈ పుష్కరాల నిర్వహణకు తుది ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ సారి పుష్కరా లకు ప్రత్యేకత ఉంది. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఈ సారి ప్రభుత్వం కొత్త సదుపాయాలు అందుబాటులోకి తెచ్చింది. టెంట్ సిటీతో పాటుగా జాయ్ రైడ్ ను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రవాణా సదుపాయాలను రద్దీకి అనుగుణంగా నిర్ణయించారు. పుష్కరాల వేళతెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. తాజాగా మంత్రులు శ్రీధర్ బాబు.. సురేఖ పుష్కరాల పై సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జరగబోయే సరస్వతి పుష్కరాల్లో హెలికాప్టర్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. పుష్కరాలకు వచ్చిన భక్తులు కాళేశ్వరం ఆలయం, పుష్కర ఘాట్‌లు, చుట్టూ ఉన్న పచ్చటి అందాలను గగనతలం నుంచి వీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం 'జాయ్‌రైడ్'ను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం ఒకేసారి 6 గురు ప్రయాణించేందుకు వీలుగా ఎయిర్‌బస్ హెచ్–125 మోడల్ హెలికాప్టర్‌ను వినియోగించనుంది. జాయ్ రైడ్ టికెట్ ధరను ఒక్కొక్కరికీ రూ.4,500 చొప్పున ఖరారు చేయగా.. ప్రయాణ సమయాన్ని 6–7 నిమిషాలుగా నిర్ణయించారు. హెలికాప్టర్ ప్రయాణాలకు అవసరమైన సాంకేతిక అనుమతు , ఇతరత్రా వ్యవహారాలు మొత్తం ఇప్పటికే పూర్తయ్యాయి. ఉదయం నుంచి సూర్యాస్తమయం వరకే జాయ్‌రైడ్‌లను నిర్వహించనున్నారు. కాగా, ఈ హెలికాప్టర్ ప్రయాణాల బాధ్యతలను బెంగళూరు చెందిన ఓ సంస్థకు అప్పగించారు. జాయ్‌రైడ్‌లకు అవసరమైన సాంకేతిక అనుమతులను సదరు సంస్థే ఏర్పాటు చేసుకుంటుంది. పుష్కర ఘాట్‌లకు దగ్గర్లోనే హెలికాప్టర్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ, పర్యాటకశాఖలతో పాటు సివిల్ ఏవియేషన్ విభాగం సంయుక్తంగా హెలికాప్టర్ ప్రయాణాలను పర్యవేక్షించనున్నాయి.

# ముస్తాబైన తిరుచానూర్ ఆలయం



**తిరుచానూరు:**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల కోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేయనున్నారు. భక్తులు ఒక్కొక్కరు 150 రూపాయలను చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. సాయంత్రం 7:30 నుండి 8:30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. వార్షిక వసంతోస్వాలను పురస్కరించుకుని నేడు తిరుచానూర్ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు అర్చకులు. ఈ సందర్భంగా సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపారు. సహస్రనామార్చన, శుద్ధి చేశారు. అనంతరం తెల్లవారు జామున 6 నుండి ఉదయం 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ వసంతోత్సవాల కారణంగా ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవను టీటీడీ రద్దు చేసింది.

# భారీ వర్షాలు ఏపీ లో ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక



**అమరావతి :**తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగు తున్నాయి. ఉదయం సమయం లో ఎండల తీవ్రత .. సాయ ంత్రం సమయానికి ఈదురు గాల ులతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో, ఈ తర హాలో వాతావరణం లో వస్తున్న అనూహ్య మా ర్పులతో ఇబ్బందులు ఎద ుర్కొవు తున్నాయి. ఇక, ఇదే సమయంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈదురు గాలులతో పాటుగా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఏపీలో పలు జిల్లాల్లో 41 – 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. తాజాగా వాతావరణ శాఖ తాజా అలర్ట్స్ జారీ అయ్యాయి. ఇప్పటికే పలు జిల్లాలో గరిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రత లు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా పసుపులలో 42.5 డిగ్రీలు ఉష్ణోగ్రత లు నమోదు కాగా, వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో 42.4 డిగ్రీలు, పల్నాడు జిల్లా రావిపాడులో 42.1 డిగ్రీలు, కర్నూలు జిల్లా కలుగోట్ల 41.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# విదేశీ పర్యటనలో ఎమ్మెల్యే సుజనా చౌదరికి తీవ్రగాయం



**విజయవాడ :**సీనియర్ పొలిటీషియన్, విజయవాడ వెస్ట్ బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరికి విదేశీ పర్యటనలో ప్రమాదం చోటు చేసుకుంది. లండన్ పర్యటనలో భాగంగా అక్కడి ఓ సూపర్ మార్కెట్‌లో ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారిపడిన ఆయనకు కుడిచేయికి తీవ్రంగా గాయమైంది. ఎముక విరిగినట్టు సమాచారం. ప్రమాదం అనంతరం లండన్‌లో ప్రాథమిక వైద్యం పొందిన సుజనా చౌదరిని మెరుగైన చికిత్స కోసం వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయనను బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు సర్జరీకి ఏర్పాట్లు చేస్తున్నారు.
ప్రస్తుతం సుజనా చౌదరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే పూర్తిస్థాయి సమాచారం కోసం ఆసుపత్రి నుంచి అధికారిక హెల్త్ బులిటెన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ ఊహించని ఘటనతో బీజేపీ కార్యకర్తలు, సుజనా చౌదరి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# తిరుమలకు వచ్చే వారికి గుడ్ న్యూస్



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం నాడు శ్రీవారి దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలను అధిగమించింది. ఆ ఒక్క రోజే 83,380 మంది భక్తులు స్వామివారిని దర్శిం చుకున్నారు. వారిలో 27,936 మంది తలనీలాలు సమర్పిం చారు. తమ మొక్కులు చెల్లించు కున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లల్లో భక్తులు వేచివుండలేదు. క్యూలైన్ ద్వారా నేరుగా శ్రీవారి దర్శనం చేసుకున్నారు. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 2 నుంచి 4 గంటల సమయం పట్టింది. క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు. తిరుమలకు వెళ్లే భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ ఇచ్చింది. ఘాట్ రోడ్ల మరమ్మతులు చేపట్టనుంది. రెండు ఘాట్ రోడ్లకు కూడా మరమ్మతులు నిర్వహించడం, వాటిని అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. దీనికోసం 10.75 కోట్ల రూపాయలను కేటాయించింది. తిరుమలకు వచ్చే వాహనాల సంఖ్య భారీగా పెరగడం, వర్షాల వల్ల రోడ్లు దెబ్బతిన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీఎస్ఆర్టీసీ సహా వివిధ బస్సులు, కార్లు, టీటీడీ అవసరాల కోసం సరుకులను తరలించే లారీలు, టిప్పర్లు సహా రోజుకు దాదాపు 10,000కు పైగా వాహనాలను సాగిస్తుంటాయి.

# డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే జరిగేదిదే




**హైదరాబాద్:** చాలామంది ప్రస్తుతం డయాబెటిస్ తో బాధపడుతున్నారు. డయాబెటిస్ కంట్రోల్లో లేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి పోయి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. డయాబెటిస్ కంట్రోల్ లో లేక పోతే ఎటువంటి అనారోగ్య సూచనలు కనిపిస్తాయి? మధుమేహ బాధితులు ఎటువంటి సమయాల్లో నిర్లక్ష్యంగా ఉండకూడదు? వంటి అనేక వివరాలను ప్రస్తుతం తెలుసుకుందాం.డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే జరిగేదిదేడయాబెటిస్ కంట్రోల్ లో లేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. ఫలితంగా అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. డయాబెటిస్ కంట్రోల్ లో లేకపోతే గుండెజబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. డయాబెటిస్ కంట్రోల్ లో లేని వారికి వచ్చే ప్రమాదం ఎక్కువ. ఇక్కడ డయాబెటిస్ కంట్రోల్ లో లేని వారికి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల మూత్రపిండాల దెబ్బతింటాయి. మూత్రపిండాలు పాడైతే డయాలసిస్ చేయవలసిన పరిస్థితి వస్తుంది.ఎవరైతే షుగర్ కంట్రోల్లో పెట్టుకోరో వారికి నరాల సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. డయాబెటిస్ నరాల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీనివల్ల కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాలలో నొప్పులు తిమ్మిర్లు వస్తాయి . డయాబెటిస్ కంట్రోల్ లో లేని వారికి కళ్లకు సంబంధించిన సమస్యలు వస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల కంటి చూపు మందగిస్తుంది. ఒక్కోసారి అంధత్వం కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది.డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే ఈ ప్రమాదాలుమధుమేహం విపరీతంగా ఉన్నవారికి కాళ్లలో గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది చివరకు కాళ్లను తీసేసేవరకు కూడా దారి తీయవచ్చు. డయాబెటిస్ కంట్రోల్ లో లేని వారికి ఆయుష్షు బాగా తగ్గుతుంది. కనుక పొరపాటున కూడా డయాబెటిస్ ను నిర్లక్ష్యం చేయకూడదు. ఎప్పటికప్పుడు డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుకోవడానికి రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవలసిన అవసరం ఉంటుంది.జీవన శైలిని మార్చుకొని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి. సరైన సమయంలో మందులు వాడడం వంటివి చేసి డయాబెటిస్ ను నియంత్రించాలి. లేదంటే డయాబెటిస్ ఆరోగ్యాన్ని హరించడమే కాకుండా, ఒక్కోసారి ప్రాణాల మీదకు తెస్తుంది

# అంగన్‌వాడీ టీచర్లకు శుభవార్త



**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఒక్కొక్క హామీని అమలు చేస్తుంది. గతంలో అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన హామీని సైతం అమలు చేసి రేవంత్ ప్రభుత్వం మాటను నిలబెట్టుకుంది. ఈ మేరకు మినీ అంగన్‌వాడీ టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 3989 మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రభుత్వం ప్రమోట్ చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.ఇక నుంచి అంగన్‌వాడీ టీచర్ల మాదిరిగానే మినీ అంగన్‌వాడీ టీచర్లు వేతనం అందుకోనున్నారు. మినీ, మెయిన్ అంగన్‌వాడీ అన్న తేడా లేకుండా ఇకపై అందరూ అంగన్‌వాడీ టీచర్లేనని స్పష్టం చేసింది. ఈ నెల(మే) నుంచి అమల్లోకి ఉత్తర్వులు రానున్నాయి. ఏప్రిల్ నుంచి మినీ అంగన్‌వాడీ టీచర్లకూ నెలకు రూ.13,650 ఇవ్వనుంది. గతంలో మినీ అంగన్‌వాడీ టీచర్లకు జీతం రూ. 7800ను ఇచ్చింది. ఈ మేరకు మంత్రి సీతక్కకు మినీ అంగన్వాడీ టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# వీడో అమాయకపు దొంగ.. అసలు కథేంటంటే



**హైదరాబాద్, మే 6:** సాధారణంగా దొంగలు ఇళ్లలోకి చొరబడి.. ఇంట్లోని వస్తువులను దొంగతనం చేస్తుంటారు. అడ్డువచ్చిన వారిని భయపెట్టో లేదా బెదిరించైనా వారికి కావాల్సిన వాటిని దోచుకెళ్తారు. కొందరు కరుడు గట్టిన దొంగలైతే మానవత్వాన్ని మరిచి ఇంటి యజమానులను అత్యంత కిరాతంగా చంపి మరీ నగదును ఎత్తుకెళ్తారు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే దొంగ మాత్రం వెరైటీ దొంగ అనే చెప్పుకోవాలి. అమాయకుడికి బ్రాండ్ అంబాసిడర్‌లా నటించి మరీ యజమానికి బురిడీ కొట్టించాడు. దొంగ చేసిన పని అవాక్కవడం యజమాని వంతైంది. ఇంతకీ ఆ దొంగ ఏం చేశాడో ఇప్పుడు చూద్దాం.రాచకొండ మీర్‌పేటలో ఓ దొంగ అమాయకుడిలా నటించి మరీ యజమానికి బోల్తా కొట్టించాడు. గత అర్ధరాత్రి త్రివేణి నగర్‌లోని దొంగ ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. అయితే ఇంట్లోకి వెళ్లేందుకు తలుపులు, కిటికీలను పగులగొట్టేందుకు యత్నించాడు. పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ఆ ఇంటి యజమాని తలుపులు తెరిచి బయటకు వచ్చాడు. యజమాని రావడాన్ని గుర్తించి ఆ దొంగ పారిపోయేందుకు ప్రయత్నించాడు. దొంగ పారిపోతే న్యూస్ ఎందుకవుతుంది చెప్పండి.. పారిపోకుండా అతడు చేసిన పనే ఇప్పుడు వార్తల్లోకి ఎక్కేలా చేసింది.ఇంటి యజమానిని చూసిన దొంగ ముందుగా పారిపోయేందుకు మెట్లు దూకాడు. కానీ ఇంటి యజమాని చప్పుడుతో వెంటనే వెనక్కి తిరిగి మెట్లెక్కి పైకి వచ్చాడు దొంగ. ఆ తరువాత అతడు చెప్పిన కహానీ విని నిజమనే అని నమ్మాడు ఓనర్. ఎవరో నలుగురు కింద ఉన్నారని ఇంటి యజమానికి చెప్పడమే కాకుండా అతడు నమ్మేలా వ్యవహరించాడు. ఇది నిజమే అని నమ్మిన సదరు ఓనర్.. దొంగతో కలిసి రోడ్డు మీదకు వచ్చాడు. దొంగలు ఎక్కడా అని యజమాని అరవడంతో ఇదే అదునుగా భావించిన ఆ అమాయకపు దొంగ.. యజమానిని బురిడీ కొట్టించి అక్కడి నుంచి పరుగందుకున్నాడు. ఈ విషయాలన్నీ కూడా అక్కడి సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. దొంగ పారిపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు ఓనర్. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. దొంగను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## అనారోగ్యంతో బలగం నటుడు సహాయం కోసం ఎదురు చూపు




**వరంగల్:** వేణు యెల్దండి దర్శకత్వం నిర్మించిన బలగం చిత్రం కొమురయ్య తమ్ముడిగా అంజన్న పాత్రలో నటించిన జీవీ బాబు కొంత కాలంగా మూత్రపిండాల సమస్య బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యం చేయించుకోడానికి, మందుల కొనుగోలుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జీవీ బాబు కుటుంబ సభ్యులు కొన్నిరోజులుగా వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అతనికి డయాలసిస్ చేయిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవీ బాబుకు మెరుగైన వైద్యం అందించాలని, దాతలు, కళాకారులు ఆర్థికసాయం అందించేందుకు ముందుకు రావాలని తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం కోరారు.

కాగా వెండి, బుల్లితెర కళాకారుడు గుడిబోయిన బాబు తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు అనారోగ్యంతో మంచంపట్టారు. వైద్యం, మందుల కొనుగోలుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు, వరంగల్ రంగస్థల కళాకారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. వరంగల్ జిల్లా రామన్నపేటకు చెందిన బాబు రంగస్థల కళాకారుడి నుంచి సినీ నటుడిగా ఎదిగారు. బలగం చిత్రంలో అంజన్నగా నటించి ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందారు. ప్రభుత్వం, దాతలు సానుకూలంగా స్పందించి గుడిబోయిన బాబుకు వైద్యం కోసం ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు మరోసారి విజ్ఞప్తి చేశారు.

కాగా ప్రముఖ జానపద కళాకారుడు, 'బలగం' చిత్ర గాయకుడు పస్తం మొగిలయ్య (67) గత ఏడాది డిసెంబర్‌లో కన్నుమూసిన విషయం తెలిసిందే. వరంగల్‌కు చెందిన ఆయన కొంత కాలంగా మూత్ర పిండాల సంబంధ వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మొగిలయ్య చిన్నతనం నుంచి తండ్రి వెంకటయ్య నుంచి వారసత్వంగా వచ్చిన జానపద కళలను ప్రదర్శించేవారు.

తెలంగాణవ్యాప్తంగా, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లోని తెలుగు ప్రాంతాల్లో మొగిలయ్య-కొమురమ్మ దంపతులు 20 వేల వరకు బుర్ర కథల ప్రదర్శనలిచ్చి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.

# ఉచితాలతో గెలిచి ఇప్పుడు తగ్గించాలంటే ఎట్లా 'తుమ్మల' సార్

**హైదరాబాద్:** తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల ఉచిత పథకాలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో.. ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా నిత్యావసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయడం, అర్హులకే పథకాలు అందడం లేదనే ఆయన అభిప్రాయం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. అధికారంలో ఉన్న ఒక మంత్రి నుండి ఇలాంటి వ్యాఖ్యలు రావడం వెనుక ఉద్దేశ్యం ఏమిటి? దీని టైమింగ్ పట్ల విమర్శలు ఎందుకు వస్తున్నాయి?వికారాబాద్ జిల్లా ధారూరులో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలపై తన ఆవేదనను వ్యక్తం చేశారు. కిలో రూ. 60 ఉన్న బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం సరైన పద్ధతి కాదని, ఉచిత పథకాలను తగ్గించాలని ఆయన స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలు ప్రభుత్వ విధానానికి విరుద్ధంగా ఉన్నా చెప్పక తప్పడం లేదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు అవసరమున్న వారితో పాటు, అవసరం లేని వారి వద్ద కూడా ఉన్నాయని, దీనివల్ల అర్హులైన నిరుపేదలకు అందాల్సిన ప్రయోజనాలు పక్కదారి పడుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణలో సుమారు కోటి 10 లక్షల కుటుంబాలు ఉంటే, కోటి పాతిక లక్షల రేషన్ కార్డులు ఉండటం ఇతర రాష్ట్రాల వారికి కూడా ఇక్కడ కార్డులు ఉన్నాయనడానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "తినడానికి తిండి లేని వారికి బియ్యం ఇవ్వాలి.. అమ్ముకునే వారికి ఇవ్వొద్దు" అని ఆయన అన్నారు. కిలో బియ్యం రూ. 60 ఉన్న సమయంలో ఉచితంగా



ఇవ్వడం, గతంలో ఎన్టీఆర్ హయాంలో కిలో రూ. 3 ఉంటే రూ. 2కు తగ్గించడం వేరు వేరని, ప్రస్తుత ఉచిత పంపిణీ ప్రభుత్వ ఖజానాపై భారం మోపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

-విమర్శల వెల్లువమంత్రి తుమ్మల వ్యాఖ్యల పట్ల వస్తున్న ప్రధాన విమర్శ ఆయన ఈ వ్యాఖ్యలు చేయడానికి ఎంచుకున్న సమయమే మంచిది కాదు అంటున్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికలకు ముందు ప్రజలకు 'ఆరు గ్యారంటీ'లను వాగ్దానం చేసి, వాటిలో అనేక ఉచిత పథకాలను మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, రూ. 2500 పింఛన్, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ మొదలైనవి చేర్చింది. ఈ గ్యారంటీలే కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించాయని అనేకమంది విశ్లేషకులు భావిస్తారు.

ఎన్నికల్లో ఉచిత పథకాలను వాగ్దానం చేసి గెలిచిన తర్వాత అదే పార్టీలో కీలకస్థానంలో ఉన్న ఒక మంత్రి "ఉచితాలు తగ్గించాలి" అని అనడం రాజకీయంగా విమర్శలకు ఆస్కారం కల్పిస్తోంది. "ఉచితాలతో గెలిచి ఇప్పుడు తగ్గించాలంటే ఎట్లా సార్?" అని ప్రజలు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇది ప్రభుత్వం యొక్క నిజాయితీని, ఎన్నికల వాగ్దానాలపై నిబద్ధతను ప్రశ్నించేలా ఉంది.ఉచిత పథకాలు ప్రభుత్వ వనరులపై గణనీయమైన భారాన్ని మోపుతాయనడంలో సందేహం లేదు. అలాగే, అర్హుల ఎంపికలో లోపాలు, అనర్హులకు ప్రయోజనాలు అందడం వంటి లీకేజీలు పథకాల అసలు ఉద్దేశ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ విషయంలో తుమ్మల లేవనెత్తిన పాయింట్ ప్రభుత్వాలు దృష్టి పెట్టాల్సిన అంశాలే. వనరుల సద్వినియోగం.. పథకాల లక్ష్యాన్ని చేరుకోవడం ముఖ్యం. ఎన్నికల ముందు ఉచితాలను విస్తృతంగా ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని తగ్గించాలని అనడం రాజకీయంగా ప్రతికూల సంకేతాలను పంపుతుంది. ఇది ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం తగ్గడానికి దారితీయవచ్చు. ఒక మంత్రిగా, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మాట్లాడటం లేదా విధాన నిర్ణయాల వేదికల వద్ద తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం సరైన పద్ధతి. బహిరంగ వేదికలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతుంది.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు తెలంగాణలో ఉచిత పథకాల భవిష్యత్తుపై, ప్రభుత్వ ఆర్థిక వనరులపై జరుగుతున్న చర్చకు ఆజ్యం పోశాయి.

# తప్పు మీద తప్పు తమ్ముళ్లు తిట్టిపోస్తేనే కళ్లు తెరుస్తారా బాబు



**హైదరాబాద్:** ఒకసారి జరిగితే దాన్ని తప్పు అనొచ్చు. కానీ.. అదే పనిగా జరిగితే ఏమనాలి? ఇప్పుడు ఈ ప్రశ్న తెలుగు తమ్ముళ్ల నుంచి వస్తోంది. చంద్రబాబు ప్రభుత్వంలో ఆయనకు వ్యతిరేకంగా పని చేసి.. కేసులు పెట్టిన సందర్భంలో ఆయన్ను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన వారికి వరుస పదవులు లభించటం.. కీలక స్థానాల్లో నియమించటం లాంటి చర్యలపై తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్న సంగతి తెలిసిందే.ఇప్పటికే పలు నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ.. కీలక అధికారులకు ముఖ్యమైన పోస్టింగులు కేటాయించిన సందర్భంగా బాబు సర్కారుపై తెలుగు తమ్ముళ్లు దుమ్మెత్తిపోయటంతో జరిగిన పొరపాట్లను గుర్తించి వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. తాజాగా అలాంటి మరో ఉదంతం చోటు చేసుకుంది. ఎస్పీడీసీఎల్ లో కీలకమైన లీగల్ కౌన్సిల్ పోస్టును వైసీపీ మద్దతుదారుకు కేటాయించటంపై తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వంలో ఏఏజీగా పని చేసిన వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డికి కీలక అనుచరుడైన దినేష్ కుమార్ రెడ్డిని ఎస్పీడీసీఎల్ మదనపల్లె డివిజన్ ఆపరేషన్ సర్కిల్ బోర్డు లీగల్ కౌన్సిల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ వ్యవహారం వెలుగు చూసినంతనే తెలుగుదేశం శ్రేణులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాయి. ఈ నియామకంపై సోషల్ మీడియాలో తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టేయటంతో పార్టీ వర్గాలు.. కీలక నేతలు ఒక్కసారిగా అలెర్టు అయ్యాయి.ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో సదరు దినేష్ కుమార్ రెడ్డి వ్యవహరించిన తీరును వివరిస్తూ పోస్టులు పెట్టారు తెలుగు తమ్ముళ్లు.2023 ఆగస్టు 4న అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అన్నమయ్య జిల్లా పర్యటన కోసం వచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పర్యటన సందర్భంగా అంగళ్ల వద్ద వైసీపీ నేతలు.. కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడటం.. ఈ సందర్భంలోనే చంద్రబాబుతో సహా వందల మంది టీడీపీ నేతలు.. కార్యకర్తలపై కేసులు పెట్టారు.ఈ కేసుల్లో చంద్రబాబుకు.. టీడీపీ నేతలు.. కార్యకర్తలకు వ్యతిరేకంగా కోర్టులో వాదనలు వినిపించిన ఎపిసోడ్ లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. దినేష్ కుమార్ రెడ్డిలు కీలక భూమిక పోషించిన వైనాన్ని తెలుగు తమ్ముళ్లు తమ పోస్టుల్లో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో మొదలైన రచ్చ... పార్టీ అధినాయకత్వంపై తెలుగు తమ్ముళ్ల ఆగ్రహాన్ని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా.. పార్టీ పరిశీలకులు పార్టీ జిల్లా అధ్యక్షుడి సమాచారం ఇవ్వగా.. ఆ వెంటనే ఈ వ్యవహారం అధినాయకత్వం వద్దకు చేరింది.దీనిపై స్పందించిన ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు రియాక్టు అయ్యారు. దినేష కుమార్ రెడ్డి నియమకాన్ని రద్దు చేయటంతో పార్టీ శ్రేణులు.. టీడీపీ సానుభూతిపరులు.. మద్దతుదారులు కాస్త శాంతించారు. ఈ తరహాలో గతంలోనూ కొన్ని నామినేటెడ్ పోస్టులు కేటాయించటం.. కీలక స్థానాల్లో వైసీపీకి మద్దతుగా నిలిచే ఉన్నతాధికారులకు పోస్టింగులు ఇవ్వటం తెలిసిందే. అప్పట్లోనూ ఇదే తరహా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు మళ్లీ అలానే జరిగింది. ఈ తరహాలో నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టేలా చేస్తున్నదెవరు? తాజా పోస్టుకు సిఫార్సు చేసింది ఎవరు? లాంటి అంశాలపై టీడీపీ తెలుస్తోంది.

# 7గురి ప్రాణాలు తీసిన 'గోడ' ఉదంతంలో 8మందిపై చర్యలు

**సింహాచలం:** చందనోత్సవం సందర్భంగా సింహాచలం పుణ్యక్షేత్రంలో నిర్మించిన గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన వైనం తెలిసిందే. ఈ ఉదంతం చంద్రబాబు ప్రభుత్వ ఇమేజ్ ను దెబ్బ తీసింది. చందనోత్సవం లాంటి కీలక కార్యక్రమానికి ఏర్పాట్లు.. భద్రతాపరమైన చర్యలు తీసుకోవటంలో వైఫల్యం చెందినట్లుగా విపక్షం విరుచుకుపడటం తెలిసిందే. ఈ ఉదంతాన్ని సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా చర్యలకు ఉపక్రమించింది. గోడ నిర్మించాలని ఆదేశించిన ఈవోను సస్పెండ్ చేయటంతో పాటు.. దీని నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ మీద క్రిమినల్ చర్యలతో పాటు.. బ్లాక్ లిస్టులో పెట్టింది.అదే సమయంలో ఆరుగురు ఇంజనీర్ల మీద వేటు వేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో ఇద్దరు ఇంజినీర్లపై క్రిమినల్ చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30న జరిగిన ఈ ఘటనపై పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్.. ఐజీ ఆకే రవిక్రిష్ణ.. జలవనరుల శాఖ ఈఎన్ సీ వెంకటేశ్వరరావుతో కూడిన త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను తాజాగా అందజేయగా..



అందులో పేర్కొన్న విధంగా చర్యలు చేపట్టారు.షాకింగ్ నిజం ఏమంటే.. గోడ నిర్మాణానికి ఎలాంటి ప్లాన్.. డిజైన్ లేకపోవటం.. నాణ్యత పాటించకపోవటం.. ఇంజినీర్లు.. అధికారుల పర్యవేక్షణ లేకపోవటం ప్రమాదానికి కారణాలుగా కమిటీ తేల్చింది. గోడ కూలిన ఉదంతానికి సంబంధించి చేపట్టిన విచారణలో తాము గుర్తించిన అంశాల్ని రిపోర్టులో పేర్కొన్నారు. అందులోని కీలక అంశాల్ని చూస్తే.. గోడ నిర్మాణానికి డిజైన్ లేదని.. డ్రాయింగ్ .. ప్లాన్ రూపొందించలేదన్నారు. ఆ గోడ అధిక బరువు తట్టుకునేలా లేదని.. పునాది లేకుండానే నేరుగా నేల మీదనే గోడను నిర్మించారన్నారు. నాణ్యత లేని ఫాల్ జి ఇటుకల్ని వాడారని.. నిర్మాణానికి వినియోగించిన సిమెంటులో నాణ్యత లేదని తేల్చారు. గోడకు క్యూరింగ్ చేయకపోవటం.. సమీపంలో తవ్విన మట్టి.. శిథిలాలను గోడ వెనుక పోయటంతో దాని మీద ఒత్తిడి పెరిగి గోడ కూలేందుకు కారణమైంది.ఈ గోడ నిర్మాణంలో సహజంగా వచ్చే వర్షపునీటి ప్రవాహానికి గోడ అడ్డుగా నిలవటంతో పాటు.. నీరు పోయేందుకు డ్రైనేజీ.. గోడపై ఒత్తిడి తగ్గించి నీరు బయటకు వెళ్లేలా వీప్ హెూల్స్ ఏర్పాటు చేయలేదని తేల్చారు. బలంగా లేని గోడకు.. ఉత్సవం కోసం వేసిన తాత్కాలిక షెడ్డు సపోర్టు బీమ్ లను దన్నుగా ఏర్పాటు చేశారు.వీటన్నింటితో పాటు భారీ గాలి.. వర్షంతో గోడ మీద ఒత్తిడి మరింత పెరిగి చివరకు కూలేలా చేసినట్లుగా గుర్తించారు. గోడ నిర్మాణానికి సంబంధించి డిజైన్ లేదని.. గోడ నిర్మాణానికి అంచనా.. ఇతర రికార్డులేవీ నిర్వహించలేదన్న విషయాన్ని గుర్తించారు. చర్యలు ఎవరి మీదన్న విషయానికి వస్తే.. సింహాచలం ఆలయ ఈవో.. ఆలయ ఈఈ.. పర్యాటక సంస్థ ఈఈ.. ఆలయ డీఈ.. పర్యాటక సంస్థ డీఈ.. పర్యాటక సంస్థ ఏఈ.. ఆలయ ఏ.. కాంట్రాక్టర్.. దేవాదాయ కమినర్.

# మన నేవీ చేతికి మరో విధ్వంసకర అస్త్రం

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ దుశ్చర్యలకు చెక్ పెట్టేందుకు వీలుగా భారత సర్కారు తీసుకుంటున్న చర్యల గురించి తెలిసిందే. ప్రతిసారీ పాక్ కొట్టే దొంగ దెబ్బల్ని కాచుకుంటూ.. పలుమార్లు బాధితులుగా మారే పరిస్థితికి చెక్ చెబుతూ.. ఆ దేశానికి తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు వీలుగా భారత్ సన్నద్ధమవుతోంది. ఇలాంటి వేళలో శత్రువులకు చుక్కలు చూపించే అస్త్రాల్ని వరుస పెట్టి సమకూర్చుకుంటోంది. ఇప్పుడు అలాంటి మరో అస్త్రం భారత నేవీకి సొంతం కానుంది. జలమార్గంలో శత్రువుల కుట్రల్ని ధీటుగా తిప్పి కొట్టేందుకు వీలుగా స్వదేశీ సాంకేతికతతో రూపొందటం ఒక విశేషంగా చెప్పాలి.డీఆర్డీవో - నేవీ సంయుక్తంగా డెవలప్ చేసిన ఈ



అధునాతన వ్యవస్థ.. శత్రువులకు చుక్కలు చూపిస్తుందని చెబుతున్నారు. తాజాగా దీనికి సంబంధించిన పరీక్ష విజయవంతమైంది. మల్టీ ఇన్ ఫ్లూయెన్స్ గ్రౌండ్ మైన్ పొట్టిగా చెప్పాలంటే ఎంఐజీఎం వ్యవస్థను తాజాగా విశాఖపట్నంలో పరీక్షించారు. ఈ పరీక్ష సక్సెస్ అయ్యింది. దీనిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థను డెవలప్ చేసిన నేవీ.. డీఆర్డీవోను అభినందించారు.తాజాగా పరీక్షించిన ఎంఐజీఎం వ్యవస్థ భారత నావికాదళం సముద్ర గర్భంలో పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని చెప్పొచ్చు. ఈ సముద్రగర్భ నావల్ మైన్ ను విశాఖలోని నావల్ సైన్స్ అండ్ టెక్నోలాజికల్ లేబోరేటరీ.. భారత రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) సహకారంతో డెవలప్ చేశారు.

# వాలంటీర్లే వైసీపీని ఓడేలా చేశారు 'గుడివాడ' నోట కొత్తమాట

**అమరావతి :** ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడి ఏడాదికి దగ్గరవుతోంది. ఇప్పటికి ఓటమికి కారణాల్ని అన్వేషించే పనిలోనే వైసీపీకి చెందిన పలువురు నేతలు బిజీగా ఉన్నట్లు కనిపిస్తోంది. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాల్ని అమలు చేశామని చెప్పుకొచ్చారు. అయినప్పటికి తాము ఓడిపోవటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తాజాగా తమ ఓటమికి కారణాల్ని ఆయన సరికొత్తగా చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో తీసుకొచ్చిన వలంటీర్ల వ్యవస్థే తమను దెబ్బ తీసిందని.. వారే ఎన్నికల్లో తమ పార్టీ ఓడేందుకు కారణమయ్యారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు.. వాలంటీర్లు.. సచివాలయ సిబ్బంది ద్వారా ఎన్నో సంక్షేమ పథకాల్ని అందించామని.. కానీ అదే వాలంటీర్లు తమ ప్రభుత్వం ఓడి పోయేందుకు కారణమయ్యా రన్నారు.తాజాగా అనకాపల్లిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గుడివాడ.. ఎన్నికల వేళలో వాలంటీర్లు రాజీనామా చేస్తే.. అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి తీసుకుం టామని చెప్పినా చాలామంది ముందుకు రాలేదన్నారు. కొంతమంది తమది గెజిటెడ్ ఉద్యోగం అన్నట్లుగా వ్యవహరించారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వాలంటీర్లను తీసేస్తారని చెప్పినా వినలేదన్న ఆయన.. మొత్తంగా వివరించారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ



**ఎమ్మెల్యే విజయరమణా రావు**

**పెద్దపల్లి ప్రతినిధి,మే 06 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ పట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామం నుండి నర్సయ్యపల్లి ఎస్సీ కాలనీ వరకు బి.టి రోడ్డు నిర్మాణం రూ. 2.40 కోట్ల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇందుకోసమే గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే శివపల్లి నుండి సుల్తాన్ పూర్ రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు చెడిపోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ట్రాక్టర్ల ద్వారా కేజీ వీల్స్ ను రోడ్లపై నడపవద్దని, ఇందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి కటింగులు లేకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, మురళీ, ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుందిళ్ల యువకునికి డాక్టరేట్



**గోదావరిఖని, మే06 :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం సుందిళ్ల గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుండి రిప్రజెంటేషన్ ఆఫ్ చైల్డ్ అండ్ ఫ్యామిలీ ఇన్ ద సెలెక్టెడ్ వర్క్ ఆఫ్ సుధా మూర్తి అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఈ అంశంతో పాటు పరిశోధన మార్గదర్శకులుగా ప్రొఫెసర్ కిషోర్ కుమార్ రెడ్డి మార్గ నిర్దేశకులుగా పరిశోధన చేయడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. రవీందర్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా సాంకేతిక విద్యాశాఖలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారని,సుధా మూర్తి రచనల ఆధారంగా కుటుంబ శిశు సంబంధిత అంశాలపై చేసిన ఈ పరిశోధనలు రవీందర్ రెడ్డి కి ప్రభుత్వం ద్వారా మంచి గుర్తింపు లభించిందని, కుటుంబ సభ్యులు, మిత్రులు సహచరులు హర్షం వ్యక్తం చేశారు.

# పాకిస్తాన్ పౌరులు వెంటనే దేశం వీడాలి



**గోదావరిఖని,మే 6 :** భారతదేశంలో ఉంటున్న పాకిస్తాన్ పౌరులు వెంటనే దేశం విడిచిపోవాలని, బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమరపులావణ్య ఆధ్వర్యంలో మంగళవారం రామగుండం రెవెన్యూ ఇంచార్జి శ్రీ పద ఈశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను మాత్రమే గుర్తించి జరిపిన మారణకాండ నేపథ్యంలో భద్రత కారణాలవల్ల భారత ప్రభుత్వం పాకిస్తాన్ పౌరులకు అన్ని రకాల మీసాలను రద్దు చేశారన్నారు. పాకిస్తాన్ పౌరులు దేశం విడిచి పోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 27 నుండి ఈ నిర్ణయం అమలులోకి వచ్చిందని అన్నారు. పర్యాటక వీసా, వ్యాపారవీశా, ఇతర అన్ని రకాల వీషాలను భారత ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. రామగుండం ప్రాంతంలో పాకిస్తాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వెంటనే మున్సిపల్ కమిషనర్, మండల రెవెన్యూ అధికారి, పోలీస్ డిపార్ట్మెంట్ వారు వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని రామగుండం అసెంబ్లీ బిజెపి డిమాండ్ చేసింది. అనుమానస్పదంగా ఉన్న వారి ఇంటిని తనిఖీ చేయాలని కోరారు. ప్రతి ఇంటిని ఈ దేశం తిండి తిని, ఈ దేశపు గాలి పిలిచి, పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కు వెళ్ళిపోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీనరసయ్య, రామన్న, నవీన్, కుమార్ ,మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**గోదావరిఖని,మే 6 :** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటిచందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం అయిన సందర్భంగా పూల బొకే అందజేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**యువతకు ప్రాధాన్యం పదవుల భర్తీలో సమతుల్యత**
**మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి**





**శంకరపట్నం/ మే 06** సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పార్టీని పటిష్టపర్చడంలో భాగంగా అవసరమైతే చేర్పులు,మార్పులు తప్పవన్నారు. పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియామకాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. పార్టీని బలహీనపర్చే చర్యలకు ఎవరూ పూనుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ (తిమ్మాపూర్ ), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్య (శంకరపట్నం),ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి(బెజ్జంకి),కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకు ంట),బెజ్జంకి మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతరవేణి పోచయ్య ముదిరాజ్, మానకొండూర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర(మానకొండూర్ ), జ్యోతి (ఇల్లంతకుంట ), పార్టీ నాయకులు పసుల వెంకట్, గుడిసె అయిలయ్య యాదవ్, లింగాల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి,అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అట్ల అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, ఆశిక్ పాషా, కొమ్మెర రవీందర్ రెడ్డి, బొడ్డు సునిల్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కోండ్ర సురేష్, కనకం అశోక్, పెంచాల రాజయ్య, కనకం కుమార్, బుర్ర శ్రీకాంత్,అక్కరవేణి రమేశ్, బండి మల్లేశం, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీ, మాడ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# కుల్కచర్ల మండలంలో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

**- పట్టపగలు జోరుగా వెంచర్లకు మట్టి తరలింపు -**
**ముడుపులు తీసుకుంటూ చోద్యం చూస్తున్న అధికారులు**





**వికారాబాద్ జిల్లా మే 7 పరిగి :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో ఏలాంటి అనుమతులు లేకుండా ఓ కాంట్రాక్టర్ యతెచ్చాగా ప్రభుత్వ చెరువు,గుట్టలో మట్టి,తవ్వకాలు,చేపడుతున్నారు.మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఈ అక్రమ మట్టి మైనింగ్ వ్యాపారం జోరుగా కొన సాగుతుంది.పట్ట పగలే అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నప్పటికి అధికారులు,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కుల్కచర్ల మండల కేంద్రం సమీపంతో పాటు కాముని పల్లి,పిరంపల్లి గ్రామ సమీపంలోని చెరువు,గౌటన్ సీలింగ్,భూములలో అక్రమంగా మట్టి తవ్వుతూ..ఇళ్ల నిర్మాణాలకు వ్యవసాయ పొలాల లేవాలింగుకు తరలిస్తూన్నారు.గత కొన్ని రోజుల నుండి ఈ అక్రమ మైనింగ్ వ్యాపారం జోరుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత మండల అధికారులు మాత్రం ఏం పట్టనట్టు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చెరువు,కుంటలో మట్టి తోవ్వాలంటే ఆ శాఖకు సంబంధించిన అధికారులచే కావలసిన అనుమతులు పొందవలసి ఉంటుంది.ఇక్కడ ఈ కాంట్రాక్టర్ మాత్రం అందుకు సంబంధించి ఏలాంటి అనుమతి పత్రాలు పొందకుండానే హిస్ట రీతిలో మట్టి తవ్వుతూ..రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు.ఈ అక్రమ తవ్వకాలపై సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు...వారు ఇచ్చే ముడుపులు తీసుకుంటూ చర్యలు తీసుకోవడం లేదా అనే అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.స్థానిక ప్రజలు,– అక్రమ మట్టి దందాను సంబంధిత అధికారులు ప్రోత్సహిస్తున్నారా ?కుల్కచర్ల మండలంలో అక్రమ వ్యాపారులు ఇస్తున్నా ముడుపులకు అలవాటు పడ్డ మండల సంబంధిత శాఖ అధికారులు,ఈ అక్రమ మట్టి దందాను ప్రోత్సహిస్తూ...చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ చెరువులో కుంటల్లో గౌటన్,సీలింగ్ భూముల్లో యథేచ్ఛగా మట్టి తోవ్వుతూ...అక్రమ మట్టి రావణకు పాల్పడుతున్నారు.ఇట్టి అక్రమ మట్టి వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని ఆయా గ్రామాల ప్రజలు, సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తమకేం పట్టినట్టు వ్యవహరిస్తున్నారు.ఈ అక్రమ మట్టి దందా పై వివిధ పత్రికల్లో అనేక కథనాలు ప్రచురింపబడుతున్నప్పటికీ అధికారుల తీరులో చలనం లేదు.. రాత్రి పగలు అనే తేడా లేకుండా రెచ్చిపోతూ..విచ్చలవిడిగా మట్టి తవ్వి వెంచర్లకు లేఅవుట్ల,నిర్మాణాలకు తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు. ఇదంతా సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ తమకేం తెలియనట్టు వ్యవహరిస్తున్నారు.– జిల్లా అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలి కుల్కచర్ల,మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి దందా పై జిల్లా కలెక్టర్,విజిలెన్స్ అధికారులు, స్పందించి ప్రత్యేక నిఘా పెట్టి ఈ అక్రమ మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ భూములు,చెరువు, కుంటలను కాపాడాలని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# గ్రామాలలో తెరుచుకోని వరి కొనుగోలు కేంద్రాలు

**- వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న**
**- వరి కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం -**
**అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులు**



**వికారాబాద్ జిల్లా మే 7 పరిగి :** వరి ధాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం... కోతలు ప్రారంభమైనా ఇంకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది.పరిగి నియోజకవర్గంలో కొన్ని గ్రమలలో తప్ప మరి ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు.కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో అధిక విస్తీర్ణంలో రైతులు వరిని సాగు చేశారు.అయితే, అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పోలాలు కోతలకు వచ్చిన రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.ఓ వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల విషయంలో అన్నింటిలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్యాయం చేస్తున్నది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వరి కోతకు వచ్చిన సమయంలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్య సేకరణ ప్రక్రియ జరిగేది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారంటు రైతులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. పది రోజులుగా ఆరబెడుతున్న – రైతు పులింగ గోపాల్ నాది ముజాహిద్ పూర్ గ్రామం నేను 3 ఎకరాల్లో వరి పంట సాగు చేశా. పంట చేతికొచ్చిన పంటను కోసి పది రోజులుగా వడ్లను ఆరబెట్టుకుంటున్నా.సాయంత్రం అయ్యో సరికి వర్షం ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుండడంతో వరి ధాన్యం తడుస్తుందనే ఆందోళన చెందడం తప్పడం లేదు వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పాలిచ్చే బర్రెను వదిలి, దున్నపోతుని తెచ్చుకున్న చందంగా మా పరిస్థితి ఉంది. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలి.

# అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయులను గుర్తించి వెళ్ళగొట్టాలి



**డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు**

-

**శంకరపట్నం/ మే 06** భారతదే శంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయు లను గుర్తించి వెంటనే వారిని వారి దేశానికి పంపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల డిప్యూటీ తాహసిల్దార్ పార్థసారథి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పహల్గామ సంఘటన తరువాత దేశ రక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారత దేశంలో నివసిస్తున్న పాకిస్తానీయులను వారి దేశం వెళ్లాల్సిందిగా గడువు విదించినప్పటికి కొంతమంది ఇక్కడే ఉన్నారని అలాంటి వారిని గుర్తించి వెంటనే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలని కొంతమంది తప్పుడు పత్రాల సృష్టించుకుని దేశంలో అలజడులు సృష్టించేందుకు ఇక్కడే మకాం వేశారని, భవిష్యత్తులో పహల్గాం సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, దేశంలో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉండాలంటే అలాంటి వారిని గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, దాసరపు నరేందర్,కొయ్యడ అశోక్, పెసరి వీరా అర్జున్,పడాల వెంకటలక్ష్మి,రాసమల్ల శ్రీనివాస్, కోయడ కుమార్ యాదవ్,చెర్ల శ్రీనివాస్,కనకం సాగర్,బిజిలి సారయ్య,దాసరి సంపత్,రాజిరెడ్డి పోతునూరి రాజు,వడ్లకొండ రాజేందర్,బొజ్జ సాయి ప్రకాష్, గొల్లపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు దాసారపు తిరుపతి,రాజయ్య, వికాష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తగట్టులో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు





**శంకరపట్నం / మే 06** శంకరప ట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు ఇంటింటా బోనాలు నెత్తిన పెట్టుకొని ,డప్పు చప్పులతో, శివసత్తుల పూనకాలతో, ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకొని,నైవేద్యాలు సమర్పించి,మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సంపత్, ఉపాధ్యక్షుడు సుధగోని శ్రీనివాస్,గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలను సన్మానించిన వైద్య సిబ్బంది



**శంకరపట్నం/ మే 06** శంకం పట్నం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సం దర్భంగా మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ ఆధ్వర్య ంలో మంగ ళవారం కేశవ పట్నం,తాడికల్,ధర్మారం, మెట్ప ల్లి ఆశాలకు చీరలను అంద జేశారు. శంకరపట్నం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో గత నెల నాలుగు సాధారణ ప్రసవాలు జరగడంలో కీలక పాత్ర పోషించిన నాలుగు గ్రామాల ఆశల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనిల్, సరస్వతి,మనోచిత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక చురుకుదనం

(07 మే "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" సందర్భంగా) మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి. అందువల్లనే "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థినీవిద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్వహించం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 07 మే రోజున "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమాచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది. అథ్లెటిక్స్ అందించే ప్రయోజనాలు: చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య-అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దునకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు, సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసం పెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి మత లింగ వివక్షలు లాంటివి ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వ భాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరికీ ఏకం చేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే స్వంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి. తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలకు వినతులు: 2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగిద్దాం. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్, స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మనాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదాన క్రీడల గూర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కడుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిద్దాం. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్య ప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడం ఆక్షేపణీయం. ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మాలథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైంతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. కాలంతో పాటు వేగంగా కదులుదాం, అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదిద్దాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## వేములవాడలో భూసేకరణ పనులు వేగంగా చేయాలి

**50 ఏండ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు పనులు కచ్చితంగా పూర్తి చేస్తాం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడ ఆలయ మార్గంలో పరిశీలన**



**వేములవాడ** వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు, 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 50 ఏండ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతు న్నాయని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద 47 కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు. వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపా దనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజే స్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్,ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ యూనియన్ కు నూతన కార్యవర్గం ఎన్నిక





**వేములవాడ** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ మీటింగ్ మంగళవారంఏర్పాటు చేసి ఆలయ ఉద్యోగుల యూనియన్ కు గాను నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడమైనది. కొత్తగా ఏర్పాటు చేసిన కార్యవర్గంలో అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వి.వి రామ్ కిషన్ రావు, వాసాలమఱ్ఱి గోపి, పెంట శ్రీనివాస్‌ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్, కోశాధికారిగా గట్టు గౌతం, సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి సంతోష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్ ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్న గారి శ్రీనివాస్, వెల్ది సంతోష్ మరియు కే వెంకటయ్యలు కార్యవర్గ సభ్యులుగా ఎం వెంకటలక్ష్మి, గోపన్నగారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్ కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేష్, డి మమత, జె కిష్టయ్య గార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. నూతన కార్యవర్గానికి ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు మరియు ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి నెరవేర్చే దిశగా ఈ యూనియన్ పని చేస్తుందని, యూనియన్ కు ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.

## వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్లో బీజేవైఎం భారీ ర్యాలీ

**ముస్లింలకు మేలు చేసే వక్ఫ్ పై కొందరిది అనవసర రాద్ధాంతం ఇన్నేళ్లు వక్ఫ్ బోర్డు ఎవరి సంక్షేమం ,అభివృద్ధి కోసం పనిచేసింది.? వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజానికి ప్రయోజనం. మైనారిటీలోని అన్ని వర్గాలపేదల అభ్యున్నతి బిజెపి జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి...**





**కరీంనగర్** వక్ఫ్ చట్ట సవరణ జన జాగరన అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా నుండి తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహాతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమన్నారు. మరికొందరు వక్ఫ్ సవరణ బిల్లుపై పనిగట్టుకుని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి తప్ప , ఏలాంటి నష్టం లేదన్నారు. ముఖ్యంగా ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్ఫ్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్ కి సర్వక్కులు దార పోయడం నేడు శాపంగా మరి, అనేక సమస్యలకు మూలంగా నిలిచిందన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్ఫ్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్ఫ్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో వక్ఫ్ సవరణ జన జాగరణ అభియాన్ కన్వీనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, యువ మోర్చ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, శశిధర్ రెడ్డి ,నాయకులు పుప్పాల రఘు, నాగసముద్రం ప్రవీణ్ , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వీజ్ , బిజెపి, బీజేవైఎం నాయకులుఅశోక్,సంపత్,అనిల్,సాయి,అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండి సాగర్,వినయ్,వంశీకృష్ణ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

## కోతి రాంపూర్ వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మాసం గణేష్ వినతి



**కరీంనగర్** పట్టణం కోతిరాంపూర్ లోని సుజుకి షోరూం వద్ద గల యూటర్న్ వద్ద నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రోజున 9వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలపై గతంలో అనేక ఫిర్యాదులు చేస్తే అక్కడి ప్రాంతంలో జీబ్ర లైన్స్ వేశారు . కానీ రాత్రుళ్ళు అవి కనపడక స్పీడ్ గా వస్తున్న వాహనాల వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వివరించారు. ఇటీవల జరిగిన అక్కడ జరిగిన ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రధానంగా ఈ ప్రాంతం మీదుగా హైదరాబాద్, వరంగల్ లకు అనునిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతాయని, అయితే వాహనాలు స్పీడ్ గా రావడం, యూటర్న్ వద్ద తగిన ప్రమాద నివారణ చర్యలు లేకపోవడంతో ఈ ప్రాంతం యాక్సిడెంట్ స్పాట్ గా మారిందన్నారు.. ముఖ్యంగా రాత్రి వేళలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే ఇక్కడి ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించడానికి, స్పీడ్ లిమిట్ పెట్టడంతోపాటు ప్రమాదా నివారణకు బ్లింకింగ్ లైట్స్ , స్టాపర్లు , స్పీడ్ బ్రేకర్లు , తగిన సూచికలు ఏర్పాటు చేయాలని కోతి రాంపూర్ తొమ్మిదవ డివిజన్ ప్రజల పక్షాన ఆయన కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు..

## పాకిస్తానీయులను గుర్తించి వెళ్ళగొట్టాలి

**డిప్యూటీ తాసిల్దార్ కు బిజెపి వినతి**



**కరీంనగర్/శంకరపట్నం, మే6** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయులను గుర్తించి వెంటనే వారిని వారి దేశానికి పంపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం శంకరపట్నం మండల డిప్యూటీ తాసిల్దార్ మల్లేశం కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పహల్గామ సంఘటన తరువాత దేశ రక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారత దేశంలో నివసిస్తున్న పాకిస్తానీయులను వారి దేశం వెళ్లాల్సిందిగా గడువు విదించినప్పటికి కొంతమంది ఇక్కడే ఉన్నారని అలాంటి వారిని గుర్తించి వెంటనే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావాలని కొంతమంది తప్పుడు పత్రాల సృష్టించుకుని దేశంలో అలజడులు సృష్టించేందుకు ఇక్కడే మకాం వేశారని, భవిష్యత్తులో పహల్గాం సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, దేశంలో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉండాలంటే అలాంటి వారిని గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, పెసరి వీరా అర్జున్, పడాల వెంకటలక్ష్మి, రాసమల్ల శ్రీనివాస్, కోయడ కుమార్ యాదవ్, చెర్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, దాసరి సంపత్, రాజిరెడ్డి పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గొల్లపల్లి శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు దాసారపు తిరుపతి,రాజయ్య,వికాష్, రమేష్, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం



**కరీంనగర్, రామడుగు,మే6** మండలంలోని వెదిర గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మిని గ్రంథాలయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ళ శారద మంగళ వారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి,

## అక్రమ పాకిస్తాన్లను ప్రభుత్వం పోషిస్తుంది



**బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ప్రభాకర్**

**కరీంనగర్,రామడుగు,మే6:** గత నెల 22న పహల్గాం లో జరిగిన దారుణ మారణ కాండను తీవ్రంగా పరిగణించిన కేంద్రం దేశంలోని అన్నీ రాష్ట్రాలను అప్ర మత్తం చేసి అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీలను ఏరి వేయాలనే చేసిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం భేకాతర్ చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు కార్య కర్తలు అక్రమ వలస పాకిస్తానీలను ప్రభుత్వం గుర్తించి పంపించాలని తహశీల్దార్ కు మంగళ వారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిర్నితా సమయం ఇచ్చినా ఇంకా ఇప్పటి వరకు వారిని పూర్తి స్థాయిలో పంపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పరిస్థితి చూస్తే ఈ ప్రభుత్వం వారిని పెంచి పోషిస్తున్నదా? అనే సందేహం వారు వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకొని అక్రమ వాసులను పంపించాలని లేని యెడల బీజేపీ యే వారిని గుర్తించి పంపిస్తుందన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**సిరిసిల్ల/బోయిన్ పల్లి,మే6** తెలంగా ణ ప్రభుత్వం గ్రామాల్లో చేపడుతున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని బోయిన్ పల్లి మండల విద్యాధికారి యం .శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ,స్పోకెన్ ఇంగ్లీష్ ,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ,వివిధ గేమ్స్ శిబిరాన్ని ఎంఈఓ తో పాటు పాఠశాల హెచ్ ఎం బొలగం శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం శ్రవణ్ కుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువతను అన్ని రంగాలలో మేలుకొలుపేందుకు ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేసిందని, ఈ నెల 6 నుండి 20 వరకు కొనసాగుతాయని ,ఈ శిబిరాలు తెలంగాణ పాటతో ప్రారంభమై జాతీయగీతంతో ప్రతిరోజు ముగుస్తుందన్నారు. ఈ శిబిరాల్లో శిక్షణను ఇచ్చేందుకు వాలింటరిలను ప్రభుత్వం ఏర్పాటు చేసి గౌరవ వేతనం అందజేస్తుందని, ఇలాంటి అవకాశాలను గ్రామీణ ప్రాంత యువకులు సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్, హెచ్ హెచ్ ఎం సిహెచ్ ,మల్లేశం , ఆంగ్లం ఉపాధ్యాయులు కట్ట వెంకట హనుమాన్ ,వ్యాయామ ఉపాధ్యాయుడు పంతం ప్రభాకర్ తో పాటు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన మొక్కజొన్న




**రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాము పరకాల శాసనసభ్యులు. రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్.ల్ :మే 06**

మొగిలి చర్ల శివారులో భారీ అగ్నిప్రమాదం జరిగి మొక్కజొన్నచేలు,రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలు, పొట్టుతో ఉన్న మొక్కజొన్న కంకులు తగులపడ్డాయి. నష్టపోయిన రైతులను, భారీ అగ్ని ప్రమాదానికి కాలిపోయిన మొక్కజొన్న పంటలను, రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కల్లాలను రైతులు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను రైతుల నుండి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంట నష్ట పోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు .నష్టపోయి న రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అన్నారు.

# ఉప్పరపల్లిలో రెవిన్యూ సదస్సును సందర్శించిన ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**భూ భారతి చట్టం రైతులకు రక్షణ కవచం. ఒక చుట్టం**

**వర్ధన్నపేట ప్రతినిధి :మే 6** వరంగల్ జిల్లా వర్దన్నపేట మండలం,ఉప్పరపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును వర్దన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యం, జిల్లా నాయకులు పోచాల వెంకన్న గౌడ్ సందర్శించి రెవెన్యూ సదస్సు జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ..భూభారతి చట్టం అమలుపై వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఏంపిక చేయడం జరిగింది.వరంగల్ జిల్లాల్లో 12 మండలాలు ఉన్నప్పటికీ మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట మండలం పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక కావడం జరిగిందని అని అన్నారు. ప్రజా కోణంలో తీసుకువచ్చిన భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు పైలెట్




ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య అన్నారు.రెవెన్యూ సదస్సులలో రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యే భాషలో వివరించి రైతుల సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో సమగ్రమైన అధ్యయనం తో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి సమర్ధవంతంగా తీసుకుపోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం,గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో కుటుంబాలు భూసంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆరోపించారు.ఒక కుట్రపూరతంగా, దురుద్దేశ్యముతో తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు ఇప్పటికీ అవస్థలు పడుతున్నారని అన్నారు. ధరణి ప్రజల జీవితాలు ఆగం చేసింది.ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు చిన్నభిన్నం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పెద్దలే ధరణి దంతాలకు అండగా నిలిచారని ఆరోపించారు.అందుకే సీఎం రేవంత్ రెడ్డి సలహాలు -సూచనలు ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్ళలో ఆనందం చూడాలనే సంకల్పంతోభూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.

## సమాచార హక్కురక్షణ చట్టం హుజుర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గా కొమ్ము మహేష్

**నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్**



**సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ : మే6,**

సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబ డింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను – జవాబుదారీతనాన్ని పెంచే ందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయో గపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లా డుతూ.. సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ.. అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**ఢిల్లీ :మే 6,:** బీసీ రిజర్వేషన్ ఓకే అయితే 42 శాతం రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు పొందవచ్చు.ముఖ్యంగా బీసీ కమ్యూనిటీ వాళ్లు రిజర్వేషన్‌పరంగా తమకు అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. తమ జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ కూడా తమకు తక్కువగా రిజర్వేషన్ ఉందంటూ చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలనే డిమాండ్‌ను కేంద్రం ఆమోదం తెలిపింది.

## అదనపు కలెక్టర్ పర్యటన



**జోగులాంబ గద్వాల. అలంపూర్ మే 6**

రాజోలి మండలంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు పర్యటించడం జరిగినది పర్యటనలో భాగంగా ముందుగా నసనూరు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పై గ్రామస్తులతో చర్చించడం జరిగినది ఈ చర్చలో భాగంగా గ్రామస్తులు కోరినట్లుగా వివిధ రకాలైనటువంటి పనులను తెలియజేయడం జరిగినది తర్వాత పెద్ద ధన్వాడ గ్రామంలో పొలం బాటల పనిని పరిశీలించడం జరిగినది అక్కడ కూలీలతో ముఖాముఖి చర్చలో భాగంగా ప్రతి కూలికి రోజుకు 300 పడేవిధంగా పనిచేయాలని కూలీలకు, టిఏ కు సూచించడం జరిగింది, పచ్చర్లలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది దాంట్లో భాగంగా తుమ్మిళ్ల రైతులు నుంచి సంచుల కొరతను దృష్టికి తీసుకువచ్చారు, దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో సమస్యను తీర్చే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది, పచ్చర్ల గ్రామంలో స్నేహ మీటింగ్ ను మరియు ఉపాధి హామీ పథకం కింద నాలుగు పశువుల పాకలను ఎరువు గుంతలను మొదలగు పనులను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్ ఏపీవో ప్రసాద్ ఏపీఎం మార్తమ్మ, మూడు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు మొదలగువారు పాల్గొనడం జరిగినది

## గుర్రంపోడు తుర్కపల్లి స్టేజి వద్ద ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు

**గుర్రంపోడు :మే 6**

గుర్రంపోడు మండలం తుర్కపల్లి స్టేజి వద్ద గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గత నాలుగు రోజులుగా ప్రతిరోజు వర్షాలు కురుస్తూ రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసి లారీలు రాక రైతులు నానా అవస్థలు పడుతున్న సందర్భంలో మంగళవారం సాయంత్రం బిఆర్ఎస్ గుర్రంపోడు మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్లగొండ దేవరకొండ రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించి అనంతరం ఐకెపి కేంద్రం వద్ద నిరసన తెలిపారు.ఐకెపి కేంద్రం మానిటరింగ్ అధికారి కమలాకర్ మాట్లాడుతూ.. రేపటినుండి కచ్చితంగా రోజు నాలుగు లారీలను తీసుకువచ్చి ధాన్యాన్ని అతి త్వరగా మిల్లులోకి తరలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.



## రైస్ మిల్లు దిన కూలీ రేట్లు పెంపు : శీతల రోషపతి



**హుజుర్నగర్ : మే 06, :** హుజూ ర్నగర్ లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో దిన కూలీల సంఘాలు మిల్లర్స్ యాజమాన్యం తో సుదీర్ఘంగా జరిగిన చర్చలలో కార్మికుల కూలి పెరిగాయని గతంలో పగలకూలి రూ 500 ఉండగా ఇప్పుడు రూ 570, మరియు రాత్రి కూలి రూ 580 ఉండగా ఇప్పుడు రూ 650 పెరిగినాయిని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. వీటితోపాటు బోనస్ ఆదివారం మరియు సెలవు రోజుల్లో పనిచేసిన తో అదనంగా 40/బిరూ లు ఇచ్చుటకు ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుటకు యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపినారు. కూలి రేట్లు పెంచుటకు అంగీకరించిన యాజమాన్యానికి కార్మిక సంఘ ప్రతినిధులకు కార్మికులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. చర్చల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గెల్లి అప్పారావు ఈగ కోటేశ్వరరావు కార్మికుల ప్రతినిధులు శీతల రోషపతి గుండెబోయిన వెంకన్న యాదవ్ టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ దిన కూలీలు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల కోటమ్మ అమరవరపు స్వరూప మున్ని సుకన్య వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి వ్రతంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి.

**గుర్రంపోడు :మే 6,**

గుర్రంపోడు మండల కేంద్రంలో జిపి, పాశం వారి గూడెం పాశం గోపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బాపని ఎల్లమ్మ కళ్యాణ ము, సత్యనారాయణ వ్రతము నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ పూజ లు వేద పండితులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. పురోహితులు శ్రీకాంత్ పంతులు చే పూజలు నిర్వహించడం జరిగింది..గ్రామ ప్రజలు పాల్గొని పూజ కార్యక్రమాన్ని తీర్థ ప్రసాదములు తీసుకొని అన్నదానకార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.



## మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం

**పట్టణ ఎస్ఐ కల్యాణ్ రావ్**



**జోగులాంబ గద్వాల. అల్లంపూర్ మే 6**

పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తాలోని సోమవారం రాత్రి గద్వాల పట్టణ ఎస్ఐ కల్యాణ్ రావ్ తమ సిబ్బందితో కలసి డ్రాంక్‌డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా పలువురు మందు బాబులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణ ఎస్ఐ కల్యాణ్ రావ్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై కేసులు నమోదు చేశామని అలాగే మద్యం సేవించి రొడ్డుపై వాహనాలు నడపడం నేరమని అందువల్ల రొడ్డు ప్రమాదాలు జరిగే ఆవకాశం ఉందని మీకోసం ఇంటి దగ్గర మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారనే విషయాన్ని గుర్తుంకోవాలని అలాగే మీ ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మా పోలీసులపై ఉన్నదని వారికి ఎస్సై సూచించారు.

## ఆటో ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**



**జోగులాంబ గద్వాల. అల్లంపూర్ మే 6**

ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గద్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తెలియజేశారు. మంగళ వారం గద్వాల్ రూరల్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటోపై ట్రాఫిక్ సంబంధించి జాగ్రత్తలు తెలియజేసే స్టిక్కర్లను అతికించి,మైక్ ద్వారా ట్రాఫిక్ రూల్స్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పించేందుకు ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు క్షేమంగా గమ్యం చేరాలన్నదే పోలీసుల లక్ష్యమని ఆయన తెలియజేశారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ డ్రైవింగ్ అనర్ధదాయకం, వేగం కన్నా ప్రాణం మిన్న, హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరండి అని ట్రాఫిక్ రూల్స్ వివరించడం జరిగింది. అలాగే ఆపద సమయంలో ఎమర్జెన్సీ నెంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు. లైసెన్స్,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలను నిలుపవద్దని, రోడ్డు పక్కనే ప్రయాణికులను దింపాలని సూచిం చారు.రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు క్షతగా త్రులను దగ్గరలోని ఆసుపత్రులకు తరలించా లని ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు పలు సూచనలు చేశారు.మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని జాగ్రత్తగా వాహనాలు నడపలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు. లైసెన్సును రద్దు చేస్తామన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ. తాము క్షేమంగా ఉండడంతో పాటు ఎదుటి వారు కూడా క్షేమంగా ఉండే విధంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయిన గీత కార్మికులు...సుమారు 150 చెట్లు గల తాటి వనమును ధ్వంసం చేసిన జయముకి కాలేజీ యాజమాన్యం



**-తాటి చెట్ల వనమును ధ్వంసం చేసి, జీవన ఉపాధిని కొల్లగొట్టిన యజమాన్యం పై చట్టపరమైన చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేసిన గీత కార్మికులు.**

**చెన్నారావుపేట: 6 మే :**

వరంగ ల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రం సమీపంలోని స్థానిక జయముకి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఎన్నో ఏండ్ల నుండి ఉన్న తాటి వనమును కళాశాల యజమాన్యం ధ్వంసం చేశారు. ఆ వనంపై మగ్దుంపురం గ్రామం కల్లుగీత కార్మికులు ఉపాధి కొనసాగిస్తున్నారు. గౌడ సంఘం సభ్యులకు ఎలాంటి సమాచారం అందించకుండా సుమారు 150 చెట్లకు పైగా ధ్వంసం చేశారని కల్లుగీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.దౌర్జన్యంగా పెద్ద తాటి చెట్లను, బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి ధ్వంసం చేయించారాని, గౌడ సంఘం సభ్యులు జయముకి కాలేజీ యాజమాన్యాన్ని వివరణ కోరగా ఏం చేసుకుంటారో చేసుకోండి అని, ఎవరు వస్తారో చూద్దాం అంటూ గీత కార్మికులపై మండిపడ్డట్లు కుల సంఘ సభ్యులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి కళాశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం

**2005మునగాల మండల అధ్యక్షుడుగా వినోద్**



**కోదాడ : మే 06,** సూర్యాపేట జిల్లా, కోదాడ నియోజకవర్గ కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కార్యాలయం లో సూర్యాపేట జిల్లా మునగాల మండల అధ్యక్షుడుగా తాళ్ళపాక వినోద్ ను నియమించడం జరిగింది. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోవింద నవీన్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధమని, సమాచార హక్కు చట్టం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలాగా కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలాగా కృషి చేయాలని, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలకు ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేసేలాగా కృషి చేయాలని, సమాజంలో ప్రజల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి ప్రతి ఆర్టీఐ కార్యకర్తలకు కృషి చేయాలని ప్రతి గ్రామంలో అవగాహనసదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

## తాడి చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**కామగాని దిలీప్ గౌడ్.**



**నల్లబెల్లి,మే 6 :** నర్సంపేట మండలంలోని ముద్ధం పురం గ్రామ శివారు జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సోమవారం సుమారు 150 తాటిచెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన గోపా నల్లబెల్లి మండల అధ్యక్షులు కామగాని దిలీప్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గౌడ సంఘానికి ఎలాంటి సమాచా రం ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చి నట్లు దౌర్జన్యంగా 150 పైగా పెద్ద పెద్ద తాటి చెట్లు జెసిబిలు,కూలీల సహాయ ంతో నరికించి దగ్ధం చేయించారని దీంతో నిరుపేదలైన గౌడ కార్మికులు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొం దని ఆవేదన వ్యక్తం చేశారు.తాడిచెట్లను అక్రమంగా ధ్వంసం చేసిన కళాశాల యాజమాన్యంపై చట్టరీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల స్పందించి తాటిచెట్ల దహనం పై విచారణ చేపట్టి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు భాధిత గీత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# ఆర్సీబీకి వరుస షాకులు ఇంతకంటే అన్‌లక్కీ టీమ్ ఉండదు

ఐపీఎల్-2025లో వరుస విజయాలతో హొరెత్తిస్తోంది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచుల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో కొనసాగుతోంది ఆర్సీబీ. నెక్స్ట్ ఆడే 3 మ్యాచుల్లో కనీసం ఒక్కదాంట్లో నెగ్గినా ఆ టీమ్ అధికారికంగా ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఇప్పుడు ఉన్న జోరులో ఒక్క మ్యాచ్‌లో నెగ్గడం పెద్ద విషయమేమీ కాదు. అందుకే ప్లేఆఫ్స్‌తో పాటు ఫైనల్స్ గురించి ఆ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యూహాలు పన్నుతోంది. అయితే ఆర్సీబీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మరి.. ఆ షాకుల సంగతేంటో ఇప్పుడు చూద్దాం..వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్న ఆర్సీబీకి.. ఇంజ్యురీస్ బిగ్ ఇష్యూగా మారాయి. ప్రధాన ఆటగాళ్లంతా వరుసబెట్టి గాయాలపాలవడం బెంగళూరు మేనేజ్‌మెంట్‌తో పాటు అభిమానుల్ని ఆందోళనకు గురిచేస్తోంది. తాజా సీజన్‌లో అదరగొడుతున్న కెప్టెన్ రజత్ పాటిదార్, ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో పాటు పేసర్ జోష్ హేజల్‌వుడ్



ఇంజ్యూరీస్‌తో ఇబ్బంది పడుతున్నారు. హేజల్‌వుడ్ భుజం గాయంతో బాధపడుతుండగా.. సారథి పాటిదార్ చేతి వేలికి ఇంజ్యూరీ అయిందని తెలుస్తోంది. సాల్ట్ జ్వరంతో బాధపడుతున్నాడని సమాచారం. కారణాలు తెలియవు గానీ హిట్టర్ షెఫర్డ్ ప్లేఆఫ్స్ మ్యాచులకు అందుబాటులో ఉండకపోవచ్చని వినిపిస్తోంది.టెన్షన్.. టెన్షన్‌సీఎస్‌కేతో జరిగిన లాస్ట్ మ్యాచ్‌లో సాల్ట్ స్థానంలో యంగ్ ఓపెనర్ జేకబ్ బేతెల్‌ను ఆడించింది ఆర్సీబీ. గాయం కారణంగా మ్యాచ్‌కు దూరమైన హేజల్‌వుడ్‌కు బదులుగా సీనియర్ పేసర్ లుంగీ ఎంగిడిని రీప్లేస్ చేసింది. ఇప్పుడు పాటిదార్, షెఫర్డ్ కూడా దూరమయ్యే ప్రమాదం ఉండటంతో బెంగళూరు అభిమానులు తెగ టెన్షన్ పడుతున్నారు. సాల్ట్ స్థానంలో వచ్చిన బేతెల్ రాణించినా.. ప్లేఆఫ్స్, ఫైనల్స్ లాంటి హైటెన్షన్ మ్యాచుల్లో సాలిడ్ ఓపెనర్ అవసరం. హేజల్‌వుడ్ బిగ్ మ్యాచ్ ప్లేయర్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పాటిదార్ ఆడకపోతే ఆర్సీబీ మిడిలార్డర్ పూర్తిగా బలహీనంగా మారుతుంది. షెఫర్డ్ లేకపోతే ఫినిషింగ్ కష్టాలు మొదలవుతాయి. అందుకే ఎట్టి పరిస్థితుల్లో వీళ్లను ప్లేఆఫ్స్ వరకు ఫిట్‌గా మార్చాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. వీళ్లలో ఏ ఒక్కరు ఆడకపోయినా ఇంకో ట్రోఫీ సమర్పయామి అవ్వక తప్పదని నెటిజన్స్ అంటున్నారు. ఇన్నాళ్లూ అద్భుతంగా ఆడుతూ వచ్చిన జట్టు.. ఇలాంటి షాకులు రావడం అంటే ఇంతకంటే దురదృష్టం ఉండదని చెబుతున్నారు.

# సన్‌రైజర్స్ ఫెయిల్యూర్‌పై వెటోరి రియాక్షన్..



క్యాష్ రిచ్ లీగ్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కథ ముగిసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ రద్దవడంతో కమిన్స్ సేన ప్లేఆఫ్స్ అవకాశాలు మూసుకుపోయాయి. ఆడిన 11 మ్యాచుల్లో 7 ఓటములతో 7 పాయింట్లతో ఉన్న ఆరెంజ్ ఆర్మీ.. మరో 3 మ్యాచులు ఉండగానే ఇంటిదారి పట్టింది. నెక్స్ట్ ఆడాల్సిన మ్యాచులన్నీ టీమ్‌కు నామమాత్రం కానున్నాయి. గతేడాది రన్నరప్‌గా నిలవడమే గాక అటాకింగ్ గేమ్‌తో అందర్నీ భయపెట్టిన ఎస్ఆర్‌హెచ్.. ఇలా వరుస ఓటములతో టోర్నీ నుంచి బయటకు రావడం అభిమానుల్ని తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఈ తరుణంలో సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడేం అన్నాడో ఇప్పుడు చూద్దాం..ఆ మాట అనలేదు..ప్రతి మ్యాచ్ అగ్రెసివ్‌గా ఆడాలని తాము అనుకోలేదన్నాడు వెటోరి. దూకుడుగానే ముందుకు వెళ్లామని తానెప్పుడూ చెప్పలేదన్నాడు. ఈ సీజన్‌లో ఏదీ తమకు కలిసిరాలేదన్నాడు. ఉప్పల్ పిచ్‌లు తమకు సపోర్ట్ చేయలేదన్నాడు. గతేడాదిలా హైస్కోరింగ్ మ్యాచులు ఈసారి జరగలేదన్నాడు సన్‌రైజర్స్ కోచ్. ఆటగాళ్లంతా అగ్రెసివ్‌గా బరిలోకి దిగినా.. ఈ సీజన్‌లో ఆ రోజుకు ఏం కావాలో అది చేయలేకపోయారని పేర్కొన్నాడు వెటోరి. అదే సమయంలో ప్లేయర్ల పెర్ఫార్మెన్స్‌లో నిలకడ లోపించిందన్నాడు. మహ్మద్ షమీకి ఇది కఠినమైన సీజన్ అని.. అతడు తన బెస్ట్ ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించాడని వెటోరి చెప్పుకొచ్చాడు. అయితే అతడి వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో కొందరు నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. ఇది ఎస్కేపిజం అంటూ దుయ్యబడుతున్నారు. ఎస్కేపిజం ఎందుకు..గెలుపోటములతో సంబంధం లేకుండా అటాకింగ్ అప్రోచ్‌తోనే ఆడతామని కెప్టెన్ కమిన్స్ సహా సన్‌రైజర్స్ ప్లేయర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ చెప్పుకుంటూ వచ్చారని గుర్తుచేస్తున్నారు. బ్యాటర్లు, బౌలర్లు పూర్తిగా ఫ్లాప్ అయ్యారని.. కోచింగ్ స్టాఫ్ వైఫల్యం కూడా ఉందని, దీన్ని ఒప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు నెటిజన్స్. స్ట్రాటజీలు సరిగ్గా వేయలేదని.. పలు వ్యూహాలు బాగానే ఉన్నా వాటిని అమలుపరచడంలో వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించిందని కామెంట్స్ చేస్తున్నారు. ఫెయిల్యూర్‌కు రీజన్స్ ఏంటో అందరికీ కనిపిస్తున్నాయని.. అలాంటప్పుడు వాటిని ఒప్పుకొని ముందుకెళ్లకుండా ఎస్కేపిజం అవసరమా అని నెటిజన్స్ ప్రశ్నిస్తున్నారు.

# ఈ ప్రాంతాల్లో భారీగా నగదు వాడకం..ప్రతి ఏటీఎం నుంచి రూ.1.3 కోట్లు విత్ డ్రా..

భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల ప్రక్రియ వేగంగా అభివృద్ధి చెందుతుంది. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో మాత్రం ఇంకా నగదు లావాదేవీలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని పలు ప్రాంతాల్లో మాత్రం 2025 ఆర్థిక సంవత్సరంలో ఏటీఎంల నుంచి సగటున రూ.1.3 కోట్ల నగదు విత్‌డ్రా అవుతోందని %జమీా% ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక తెలిపింది. ప్రధానంగా ఉత్తర భారతదేశంలో ఈ నగదు వినియోగం ఎక్కువగా ఉన్నట్లు రిపోర్ట్ తెలిపింది. ఈ క్రమంలో బీహార్, న్యూఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు అత్యధిక వృద్ధిని నమోదు చేసినట్లు నివేదిక తెలిపింది. ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక ప్రకారం, నగదు విత్‌డ్రాయల్‌లో అత్యధిక వృద్ధి నమోదైన రాష్ట్రాలలో బీహార్ ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. గత మూడేళ్లలో బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు మొదటిసారిగా నగదు ఆధారిత వినియోగంలో అగ్రగామిగా నిలిచాయి. న్యూఢిల్లీ గత మూడు సంవత్సరాలుగా స్థిరంగా టాప్-5లో నిలిచిన ఏకైక రాష్ట్రంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో నగదు వినియోగం పెరగడం వెనుక రిటైల్, చిన్న తరహా వ్యాపారాలు, రోజువారీ వినియోగ అవసరాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.ఏటీఎం విత్‌డ్రాయల్‌లో టికెట్ సైజు పెరుగుదలఏటీఎం విత్‌డ్రాయల్‌ల సగటు టికెట్ సైజు



రూ.5,658గా నమోదైంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 3% వృద్ధిని సూచిస్తోంది. అక్టోబర్ 2024, జనవరి 2025, ఫిబ్రవరి 2025, మార్చి 2025 నెలల్లో ఈ టికెట్ సైజు వృద్ధి వరుసగా 4%, 4%, 5%, 6%గా నమోదైంది. ఇది నగదు ఆధారిత లావాదేవీల పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రస్తావించింది. ఇదే సమయంలో యూపీఐ లావాదేవీల సగటు టికెట్ సైజు 2023 హాఫ్-1లో రూ.1,603 నుంచి 2024 హాఫ్-1లో రూ.1,478కి 8% తగ్గింది. పర్సన్-టు-మర్చంట్ లావాదేవీల కూడా రూ.667 నుంచి రూ.643కు 4% తగ్గింది. ఈ గణాంకాలు డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్నప్పటికీ, నగదు ఇప్పటికీ ఆధిపత్యం వహిస్తున్నట్లు సూచిస్తున్నాయి.
నగదు వినియోగంలో దీర్ఘకాలిక ధోరణులు2014 నుంచి 2024 వరకు, దేశంలో కరెన్సీ ఇన్ సర్క్యులేషన్ 157% పెరిగింది. అదే కాలంలో ఏటీఎంల సంఖ్య 32%, బ్యాంకు శాఖల సంఖ్య 36% వృద్ధి చెందాయి. ఈ బలమైన మౌలిక సదుపాయాలు భారతదేశంలో నగదు ఆధారిత వినియోగ ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా సమర్థిస్తున్నాయి.ఏటీఎంల ఆధిపత్యం
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 2024 బులెటిన్ ప్రకారం కరెన్సీ-టు-డిమాండ్ డిపాజిట్స్ నిష్పత్తి డిజిటల్ చెల్లింపుల కంటే భౌతిక కరెన్సీ పట్ల పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తోంది. ఏప్రిల్ 2023 నాటికి, ఈ నిష్పత్తి దీర్ఘకాల సగటు 1.61 కంటే ఎక్కువగా ఉంది, ఇది డీమోనిటైజేషన్ తర్వాత పునరుద్ధరణను సూచిస్తోంది. మార్చి 2024 నాటికి, వినియోగ వ్యయంలో 60% నగదు ఆధారితంగా ఉంది. భారతదేశంలో ఏటీఎంలు నగదుకు సులభమైన యాక్సెస్‌ను అందిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న జనాభాకు కీలక మార్గంగా ఉన్నాయి. ఏటీఎం ఒక్కొక్కటి సగటున రూ.1.02 కోట్ల నగదును డిస్పెన్స్ చేస్తే, నాటికి ఇది రూ.1.3 కోట్లకు పెరిగింది. ఈ వృద్ధి నగదు ఆధారిత లావాదేవీల డిమాండ్‌ను మరోసారి గుర్తు చేస్తోంది.

# మార్కెట్ అప్రమత్తత నడుమ వాల్యూ ఇన్వెస్టింగ్‌కు ఆదరణ



**హైదరాబాద్, మే 06:** భారత ఈక్విటీ మార్కెట్ ఆశావహ దశలో ఉన్నప్పటికీ, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, టారిఫ్ యుద్ధాలు ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగిస్తున్నాయి. చివరి త్రైమాసికంలో కంపెనీలు మంచి ఆదాయ వృద్ధి సాధించినప్పటికీ, మార్కెట్ అప్రమత్తంగా ఉంది. లార్జ్ క్యాప్ షేర్లు రిస్క్ రివార్డ్ సమతౌల్యతను అందిస్తుండగా, మిడ్, స్మాల్ క్యాప్ షేర్ల వాల్యుయేషన్లు దీర్ఘకాలిక సగటుల కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే రోజుల్లో నాణ్యత, మార్జిన్‌ల ఆధారంగా స్టాక్ ఎంపిక కీలకం కానుంది. ఈ పరిస్థితుల్లో, ఆకర్షణీయ ప్రైస్-టు-ఎర్నింగ్స్ నిష్పత్తి, బలమైన ఫండమెంటల్స్ ఉన్న స్టాక్స్‌పై దృష్టి పెట్టే వాల్యూ ఈక్విటీ ఫండ్స్ సురక్షిత ఎంపికగా కనిపిస్తున్నాయి. వాల్యూ ఫండ్స్, మార్కెట్ సెంటిమెంట్ లేదా తప్పుగా ధర నిర్ణయించబడిన స్టాక్స్‌లో పెట్టుబడి పెడతాయి. స్థిర ఆదాయాలు, బలమైన క్యాష్ ఫ్లో, నిలకడైన పనితీరు ఉన్న కంపెనీలను ఎంచుకుంటాయి. ఇవి దీర్ఘకాలికంగా రీ-రేటింగ్ అవకాశం ఉన్నవి.ఈ అంశంపై టాటా అసెట్ మేనేజ్‌మెంట్ ఫండ్ మేనేజర్ సోనమ్ ఉదాసీ మాట్లాడుతూ.. 'మార్కెట్లు నాణ్యమైన, స్థిర రాబడులు ఇచ్చే స్టాక్స్‌పై దృష్టి పెట్టే అవకాశం ఉంది. టారిఫ్‌ల కఠినతర పరిస్థితుల్లో ఫైనాన్షియల్స్, యుటిలిటీస్, ఎనర్జీ, సిమెంట్, పెట్రోకెమికల్స్, సర్వీసెస్, డిఫెన్సివ్ ఎఫ్ఎంసీజీ రంగాలు స్థిర ఫలితాలు ఇవ్వగలవు' అని తెలిపారు. గత ఏడాదిగా వాల్యూ ఇన్వెస్టింగ్ భారత మార్కెట్లో బాగా పనిచేసింది. వాల్యూ ఫండ్స్ ఆస్తుల నిర్వహణ గణనీయంగా పెరిగింది. ఇది ఇన్వెస్టర్ల ఆసక్తిని సూచిస్తుంది. ఉదాహరణకు, టాటా ఈక్విటీ ఫండ్ 2025 మార్చి 31 నాటికి రూ. 8,004 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 7,301 కోట్లతో పోలిస్తే ఇది గణనీయ పెరుగుదల. ఈ ఫండ్‌లోకి రూ. 884 కోట్లు వచ్చాయి. ఇది రూ.484 కోట్ల కంటే 83% ఎక్కువ. టాటా ఈక్విటీ ఫండ్ 3 ఏళ్లలో 19.2% రాబడి ఇచ్చింది. నిఫ్టీ 500 నిఫ్టీ 50 అధిగమించింది. గత 5 ఏళ్లలో నెలవారీ రూ. 10,000 రూ. 9.2 లక్షలుగా మారింది. ఈ ఫండ్ కనీసం 70% నికర ఆస్తులను సెన్సెక్స్ కంటే తక్కువ ఉన్న కంపెనీల ఈక్విటీలలో పెట్టుబడి చేస్తుంది. వాల్యుయేషన్, కంపెనీ పరిమాణం, మార్కెట్ క్యాపిటలైజేషన్, భవిష్యత్ సామర్థ్యాల ఆధారంగా పోర్ట్‌ఫోలియో కేటాయింపులు మారుతాయి. దీర్ఘకాల ఇన్వెస్టర్లకు, ముఖ్యంగా 3 ఏళ్ల కంటే ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టే వారికి, వాల్యూ ఫండ్స్ క్రమశిక్షణతో కూడిన, రిస్క్‌కు తగిన వృద్ధి అవకాశాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# రూ.299 బీఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి మీకు తెలుసా

ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోసారి తన పాత వినియోగదారులను తిరిగి ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. వారు ఇప్పుడు జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ కంపెనీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఆ కంపెనీ ఇప్పుడు ఇంటర్నెట్ వినియోగదారుల దృష్టిని ఆకర్షించిన ఒక ప్లాన్‌ను ప్రారంభించింది. ఎక్కువ డేటాను ఉపయోగించే వారికి, చౌకైన ఎంపిక కోసం చూస్తున్న వారికి ఈ కొత్త ఆఫర్ ప్రత్యేకమైనది.బీఎస్ఎన్ఎల్ రూ.299 ప్లాన్:మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ ఉపయోగిస్తుంటే, ఇప్పుడు మీరు కేవలం రూ.299కి మొత్తం 30 రోజులు ఎటువంటి టెన్షన్ లేకుండా అపరిమిత కాలింగ్, డేటాను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో మీరు రోజుకు హై-స్పీడ్ డేటాను కూడా పొందుతారు.
అంటే మొత్తం ఇది మాత్రమే కాదు, ప్లాన్ ముగిసిన తర్వాత కూడా ఇంటర్నెట్ పని చేస్తూనే ఉంటుంది. అదనంగా వినియోగదారులు ప్రతిరోజూ 100 ఉచిత లను కూడా పొందుతారు.నేటి కాలంలో స్ట్రీమింగ్, యూట్యూబ్, ఆన్‌లైన్ షాపింగ్, సోషల్ మీడియా వంటివి మన జీవితంలో ఒక భాగమయ్యాయి. అటువంటి పరిస్థితిలో డేటా వినియోగం కూడా వేగంగా పెరిగింది. మరోవైపు ప్రైవేట్ కంపెనీల ప్రణాళికలు ఖరీదైనవిగా మారు తున్నాయి. తక్కువ ధరకు ఎక్కువ డేటా




కోసం ప్రజలు చూస్తున్న సమయంలో ఈ కొత్త ఆఫర్ వచ్చింది.అదే సమయంలో మీరు జియో సిమ్ ఉపయోగిస్తే, రోజుకు డేటాతో కూడిన ప్లాన్ కోసం మీరు రూ.449 ఖర్చు చేయాలి. అలాగే ఈ ప్లాన్ వాలిడిటీ కూడా 28 రోజులు. ఇందులో కూడా మీకు అపరిమిత కాలింగ్, రోజుకు 100 జియో హాట్‌స్టార్ ఉచిత సభ్యత్వం లభిస్తుంది. కానీ ధర ఎక్కువ. బీఎస్ఎన్ఎల్ కేవలం 299 రూపాయలకు 30 రోజుల ప్రయోజనాన్ని అందిస్తోంది.

## భారతీయులు వీసా లేకుండా ఈ 58 దేశాలల్లో ప్రయాణించవచ్చు




ప్రపంచంలోని అనేక దేశాలలో విదేశీయులకు వీసా రహిత ప్రవేశం కల్పించారు. దీని ద్వారా మీరు పాస్‌పోర్ట్ సహాయంతో వీసా లేకుండా ఏ దేశానికైనా ప్రయాణించవచ్చు. అయితే, వీసా లేకుండా ఒక దేశానికి ప్రయాణించే అధికారం మీ పాస్‌పోర్ట్ ఎంత బలంగా ఉందో దానిపై ఆధారపడి ఉంటుంది.హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ప్రకారం, 2025లో భారతదేశ పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ 81కి పడిపోయింది. దీని వలన భారతీయ పౌరులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకు వీసా లేకుండా ప్రయాణించే అవకాశం పరిమితం అయింది. 2024లో భారతదేశ ర్యాంకింగ్ 80గా ఉంది. యూరప్, యునైటెడ్ స్టేట్స్ లేదా యునైటెడ్ కింగ్‌డమ్ వంటి ప్రసిద్ధ గమ్యస్థానాలను సందర్శించడానికి భారత పౌరులు వీసా పొందవలసి రావచ్చు.ఇప్పటికీ భారతీయులు వీసా లేకుండా ప్రయాణించగల 58 దేశాలకు అర్హత కలిగి ఉన్నారు. ఈ దేశాలలో ఇండోనేషియా, మారిషస్ వంటి అత్యంత ప్రజాదరణ పొందిన, కోరుకునే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అన్వేషించడానికి చాలా అందించే కొన్ని తక్కువ ప్రసిద్ధ దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. వీటిలో లావోస్, ఫిజి, మడగాస్కర్, మరిన్ని ఉన్నాయి.
ఈ జాబితాలో అనేక ఆఫ్రికన్ దేశాలు కూడా ఉన్నాయి. ఇవి ప్రకృతితో అనుసంధానించడానికి, వన్యప్రాణులను అన్వేషించడానికి అనువైనవి. ఆఫ్రికాలోని కెన్యా, జింబాబ్వే వంటి ప్రదేశాలు వైవిధ్యమైన, గొప్ప వన్యప్రాణులకు ప్రసిద్ధి చెందాయి. ఈ దేశాలు భారతీయులకు వీసా రహిత ప్రయాణానికి అందుబాటులో ఉన్నాయి. ఫిజి, మైక్రోనేషియా, పలావు దీవులు, ఓషియానియాలోని వనువాటు వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి.

## దుబాయ్‌లో భారతీయ బిలియనీర్‌కు 5 ఏళ్ల జైలు శిక్ష..



దుబాయ్‌లో విలాసవంతమైన జీవితం గడుపుతున్న భారత బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి మనీలాండరింగ్ కేసులో 5 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. తన రోల్స్ రాయిస్ కారు నంబర్ ప్లేట్‌ను రూ.60 కోట్లకు కొనుగోలు చేసిన సాహ్నీ.. అతని కొడుకుతో సహా 32 మందికి కోర్టు శిక్ష విధించింది. ఇది మాత్రమే కాదు, దుబాయ్ కోర్టు అతనికి దేశ బహిష్కరణ శిక్ష కూడా విధించింది. దీని అర్థం అతని జైలు శిక్ష పూర్తయినప్పుడు సాహ్నీ దుబాయ్ వదిలి వెళ్ళవలసి ఉంటుంది.సాహ్నీ గత ఏడాది ఫిబ్రవరిలో ఒక మోసం కేసులో అరెస్టయ్యాడు. సహానీపై యుఎఇ బ్యాంకు నుండి 10 కోట్ల దిర్హామ్‌ల రుణం తీసుకొని దుర్వినియోగం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అభియోగాలను విచారించిన తర్వాత దుబాయ్ కోర్టు అతనికి 5 లక్షల దిర్హామ్‌ల (సుమారు రూ. 1.14 కోట్లు) జరిమానా కూడా విధించింది. దీనితో పాటు, 15 కోట్ల దిర్హామ్‌లను (సుమారు రూ. 344 కోట్లు) జప్తు చేయాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. సాహ్నీ పెద్ద కొడుకు కూడా మోసం, మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి శిక్ష అనుభవించాడు.
బల్వీందర్ సాహ్నీ:సాహ్నీని దుబాయ్‌లో అబూ సబా అని కూడా పిలుస్తారు. భారత సంతతికి చెందిన ఈ బిలియనీర్ దుబాయ్‌లోని గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని. అతని వ్యాపారం అమెరికా, భారతదేశంతో సహా అనేక దేశాలలో విస్తరించి ఉంది. సహాని 1972లో కువైట్‌లో జన్మించారు. వాహనాల విడిభాగాలను అమ్మడం ద్వారా తన వ్యాపారాన్ని ప్రారంభించారు. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో పెద్ద వ్యాపారాన్ని ప్రారంభించారు. ఒక అంచనా ప్రకారం, సాహ్నికి దాదాపు బిలియన్ల విలువైన ఆస్తులు ఉన్నాయి.2016లో సహానీ నంబర్ ప్లేట్‌ను కొనుగోలు చేయడంతో అతని పేరు వార్తల్లో నిలిచింది. ఆ తర్వాత తన రోల్స్ రాయిస్ కారుకు డీ5 నంబర్ ప్లేట్‌ను 3.3 కోట్ల దిర్హామ్‌లకు (సుమారు రూ. 60 కోట్లు) కొన్నాడు. ఈ ధర కారు ధర కంటే చాలా రెట్లు ఎక్కువ. తన దగ్గర దుబాయ్, అబుదాబి నంబర్లతో 5 కార్లు ఉన్నాయని, వాటన్నిటి ధర కారు ధర కంటే ఎక్కువ అని ఆయన స్వయంగా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

## ఈ 6 మేడ్-ఇన్-ఇండియా కార్లు అమ్మకాలతో ప్రపంచవ్యాప్తంగా రికార్డ్




భారతదేశ కార్ల మార్కెట్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద వాటిలో ఒకటి. దేశంలో తమ వాహనాలను తయారు చేసి విక్రయించడానికి అనేక అగ్ర బ్రాండ్‌లను ఆకర్షిస్తోంది. భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఆరు కార్ మోడళ్లు ఇప్పుడు దేశీయంగా అమ్ముడవుతున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ఎగుమతి అవుతున్నాయి.ఈ మోడళ్లలో హోండా సిటీ, ఎలివేట్, నిస్సాన్ సన్నీ, మాగ్నైట్, హ్యుందాయ్ వెర్నా, జీప్ మెరిడియన్ ఉన్నాయి. మొదట భారతీయ వినియోగదారుల కోసం రూపొందించబడిన ఈ వాహనాలు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి ఆదరణ పొందుతున్నాయి.2025 ఆర్థిక సంవత్సరానికి సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ తయారీదారులు ఇచ్చిన డేటా ప్రకారం.. ఎగుమతుల వైపు ఈ మార్పు తరచుగా దేశీయ డిమాండ్ లేకపోవడం, ప్రపంచ మార్కెట్లకు అనుగుణంగా కార్ల తయారీదారుల సామర్థ్యం కారణంగా ఉంటుంది.దీనికి ప్రధాన ఉదాహరణ హోండా ఎలివేట్. ఇది భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్ నుండి అధిక అంచనాలతో సెప్టెంబర్ 2023లో ప్రారంభించింది. ఉత్పత్తి ప్రారంభంలో పెరుగుదల ఉన్నప్పటికీ, దేశీయ అమ్మకాలు తగ్గాయి. దీనితో హోండా జపాన్ వంటి అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంది. అక్కడ ఎలివేట్ విక్రయిస్తోంది. హోండా భారతదేశంలో 22,321 యూనిట్ల ఎలివేట్‌ను విక్రయించింది. కానీ 45,167 యూనిట్లను ఎగుమతి చేసింది. గత సంవత్సరం స్థానిక అమ్మకాలు 33,642 యూనిట్లు, ఎగుమతి చేయబడిన 10,273 యూనిట్లతో పోలిస్తే ఎలివేట్ ఉత్పత్తి 54% పెరిగి 67,488 యూనిట్లకు చేరుకుంది. ఉత్పత్తి స్థాయిలు, సరఫరాదారు నిబద్ధతలను నిర్వహించడానికి ఎగుమతులు కీలకంగా మారాయి.

## సిబిల్ స్కోరు బాగా ఉన్నప్పటికీ రుణం రావడం లేదా




సిబిల్ స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది మన రుణాలు, క్రెడిట్ బిల్లులకు సంబంధించినది. మంచి క్రెడిట్ స్కోరు రుణం పొందడానికి, వడ్డీ రేటును తగ్గించడంలో సహా యపడుతుంది. కానీ సిబిల్ స్కోరుతో పాటు, అనేక ఇతర అంశాలను కూడా పరి గణనలోకి తీసుకుం టారు. దాని ఆధారంగా రుణ మొత్తం, రుణ లభ్యత, వడ్డీ రేటు మొదలైనవి నిర్ణయిస్తాయి బ్యాంకులు.ఈ వాస్తవాలన్నీ మన ఆదాయానికి సంబంధించినవి. ఎందుకంటే ఏదైనా బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ అలాంటి వారికి మాత్రమే రుణం ఇవ్వడానికి ఇష్టపడుతుంది. తద్వారా వారు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా చెల్లించవచ్చు. చెల్లింపు సామర్థ్యాన్ని తనిఖీ చేయడానికి సిబిల్ స్కోర్‌తో పాటు, ఆదాయానికి సంబంధించిన అనేక వాస్తవాలను కూడా పరిగణనలోకి తీసుకుంటాయి రుణ సంస్థలు.1. స్థిరమైన ఆదాయం ఉందా లేదా?
ముందుగా ఒక బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ రుణగ్రహీత లేదా రుణం కోరుకునే వ్యక్తికి స్థిరమైన ఆదాయ వనరు ఉందా లేదా? అని చూస్తుంది. ఎందుకంటే ఒకరి ఆదాయం స్థిరంగా ఉంటేనే మీరు సకాలంలో ఈఎంఐ చెల్లించగలుగుతారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మంచితనం పెరిగిపోయిందా గుణం ఒక్కోసారి మనిషి విలువను తగ్గించేస్తుంది

అందరితో మంచిగా ఉండాలనే గుణం ఒక్కోసారి మనిషి విలువను తగ్గించేస్తుంది. ప్రస్తుతం తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పరిస్థితి అలానే ఉంది. ఇటీవల విడుదలైన 'రెట్రో'మూవీని చూసి రజనీకాంత్ అద్భుతంగా తీశావంటూ కార్తీక్ సుబ్బరాజు ను ఫోన్ లో అభినందించారట. ఈ విషయాన్ని కార్తీక్ సుబ్బరాజు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ 'థ్యాంక్యూ తలైవా' అని పెట్టాడు. అయితే... మే 1న వచ్చిన 'రెట్రో' సినిమా డిజాస్టర్ అనే విషయాన్ని ఇప్పుడు అందరూ అంగీకరిస్తున్నారు. తెలుగులో ఈ సినిమాతో పాటే నాని 'హిట్ -3' విడుదలైంది. నిజానికి 'హిట్-3'కీ డివైడ్ టాక్ వచ్చింది. దారుణమైన హింస అందులో ఉందని జనాలు వాపోయారు. కానీ అదే రోజు వచ్చిన 'రెట్రో' చూసిన తర్వాత 'హిట్ -3' బెటర్ మూవీ అనడం మొదలెట్టారు. ఆ రకంగా తెలుగు రాష్ట్రాలలో 'రెట్రో'కు బాగా నెగెటివ్ టాక్ వచ్చింది.తమిళనాట సూర్యకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సో... ఓపెనింగ్స్ వరకూ బెటర్ గానే ఉన్నాయి. మొదటి రోజున ఈ సినిమా రూ. 17 కోట్లు వసూలు చేసిందట. అలానే ఆ తర్వాత మళ్ళీ ఆ స్థాయి కలెక్షన్స్ రాలేదు. మొత్తం మీద వీకెండ్ పూర్తయ్యే సరికీ మూవీ రూ. 45 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిందని తెలిపారు. కానీ ఆ తర్వాత ఎలాంటి అప్ డేట్స్ కలెక్షన్స్ విషయంలో లేవు. ఇక ఈ



సినిమాను తెలుగులో చూసిన వాళ్ళైతే... కార్తీక్ సుబ్బరాజు మతి ఉండి తీశాడా? లేకుండా తీశాడా? అని డైరెక్ట్ గా విమర్శిస్తున్నారు. 'పిజ్జా, జిగర్తాండ' వంటి సినిమాలు తీసిన దర్శకుడు చేసిన సినిమానేనా ఇది అని అడుగుతున్నారు. కార్తీక్ సుబ్బరాజు కు ఎన్ని అవకాశాలు ఇచ్చినా ఇక వృధానే అనే నిర్ణయానికి మరికొందరు వచ్చారు. అయితే ఇంత చెత్తగా ఉన్న సినిమాను రజనీకాంత్ ఎందుకు పొగిడి ఉంటాడనే సందేహం కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కార్తీక్ సుబ్బరాజు 'పేట సినిమాను రజనీకాంత్ తో తీశాడు. అది కూడా ఏమంత విజయం సాధించలేదు. అయితే కొత్త టాలెంట్ ను ప్రోత్సహించాలనే తపనతో రజనీకాంత్ కార్తీక్ ను అభినందించి ఉండొచ్చని అనుకుంటున్నారు. అయితే... రజనీకాంత్ ఫోన్ కాల్ గురించి కార్తీక్ సోషల్ మీడియాలో రాసి అనవసరంగా పెద్దాయన పరువుతీశాడని కొందరు విమర్శిస్తున్నారు.హీరో సూర్య నటుడిగా ఎప్పుడూ ఫెయిల్ కాలేదు. కానీ అతను తీసుకునే నిర్ణయాలు ఈ మధ్య కాలంలో ఫెయిల్ అవుతున్నాయి. కరోనా టైమ్ లో సూర్య చేసి 'ఆకాశం నీ హద్దురా, జై భీమ్' వంటి సినిమాలు వీక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. ఆ సినిమా కథాంశాలు సైతం సామాన్యులను ఉత్తేజ పరిచేదిలా ఉంది. కానీ ఆ తర్వాత వచ్చిన సినిమాలన్నీ ఆర్భాటంతో ఉన్నవి తప్పితే... ఆలోచింప చేసేలా లేవని, 'రెట్రో' సైతం అదే కోవకు చెందిన సినిమా అని అభిమానులు సైతం విమర్శిస్తున్నారు.

# దొరికేసింది.. హిట్ 3 సినిమాలో నానితో ఫైట్ చేసిన ఈ అమ్మాయి ఎవరో తెలుసా



న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్. శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. అలాగే సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. అలాగే కొందరు స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించారు. అయితే ఈ హిట్ 3 సినిమాలో నటించిన ఓ అమ్మాయి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. హిట్ 3 సినిమా సెకండ్ హాఫ్ లో లో నానితో ఓ అమ్మాయి సూపర్బ్ ఫైట్ చేస్తుంది. ఎంతో క్యూట్ గా ఉండే ఈ అమ్మాయి నానితో బాగా ఫైట్ చేసి ఆడియెన్స్ దృష్టిని ఆకర్షించింది. దీంతో ఎవరీ అమ్మాయి? అని నెటిజన్లు గూగుల్ లో తెగ సర్చ్ చేస్తున్నారు. చివరకు ఆ నటి అధికారిక ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ ను కూడా కనుక్కున్నారు. ఇంకేముంది అందరూ ఈ బ్యూటీని తెగ ఫాలో చేస్తున్నారు. ఒక్క సినిమాతోనే ఇంత ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ నటి పేరు నిధి సింగ్. ముంబైలో మోడల్ గా వర్క్ చేస్తోంది. ఇప్పటికే పలు యాడ్స్ చేసిందని తెలుస్తుంది. అలాగే కొన్ని హిందీ సినిమాలకు కూడా పని చేసిందని తెలుస్తోంది. తెలుగులో మాత్రం హిట్ 3నే మొదటి సినిమా. ఈ సినిమా తర్వాత తెలుగులో తనకు మరిన్ని అవకాశాలు వస్తాయంటోంది నిధి.కాగా తెలుగు ప్రేక్షకులు తన పట్ల, తన సినిమా పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలు చూసి నిధి సింగ్ ఆనందంతో తెగ సంబరపడిపోతోంది.

# మెగాస్టార్ చిరంజీవి శ్రీకాంత్ మూవీ కోసం రంగం లోకి బాలీవుడ్ బ్యూటీ

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. యంగ్ హీరోలకు సైతం పోటీ ఇస్తూ తనదైన శైలిలో ప్రాజెక్టులను పట్టాలెక్కిస్తున్నారు. ప్రస్తుతం బింబిసారా డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ముగింపు దశకు చేరుకున్న ఈ మూవీ ఈ ఏడాదిలోనే సమ్మర్ కానుకగా విడుదల కానుంది. అలానే మరోవైపు అనిల్ రావిపూడితో సినిమాను రీసెంట్ గానే స్టార్ట్ చేశారు. ఆ తర్వాత దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలాతో మూవీ చేయనున్నారు. చిరంజీవి 158వ చిత్రంగా రాబోతుంది.దసరాతో నానికి సాలిడ్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన శ్రీకాంత్.. ఈ సినిమా కోసం కూడా గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కబోయే ఈ సినిమాలో హీరోయిన్ గా బాలీవుడ్ భామలను రంగంలోకి దించేందుకు ప్లాన్ చేస్తున్నారట. గత కొంతకాలంగా ఈ చిత్రంలో రాణీ ముఖర్జీ నటించనున్నట్టు టాక్ వినిపించింది. అయితే ఇప్పుడు ఆమె



ప్లేస్ లో దీపికా పదుకొనేను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు టాక్ నడుస్తోంది.ఇప్పటికే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన 'కల్కి 2898%ూణ%' సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది దీపికా. దాంతో చిరంజీవి సినిమాకు కూడా బాగా కలిసి వస్తుందని భావిస్తున్నారు. అంతే కాకుండా ఈ సినిమాలో సెకండ్ లీడ్ రోల్ కూడా ఉంటుందని, ఆ పాత్రకు రాణి ముఖర్జీని తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు మెగాస్టార్ 'విశ్వంభర' త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి రిలీజ్ అయిన పోస్టర్లు, వీడియోలు ఆడియన్స్ లో భారీ అంచనాలను క్రియేట్ చేశాయి.అలానే మెగాస్టార్ చిరంజీవి - డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. రీసెంట్ గానే ఉగాది పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. కామెడీ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రం రూపొందనున్న నిర్మిస్తున్నారు.

# గుడ్ న్యూస్ చెప్పిన మెగా కోడలు... మేం ముగ్గురు కాబోతున్నాం

మెగా ఇంటికి బుల్లి వారసుడు రాబో తున్నాడు. అవును మీరు వింటుంది నిజమే. తాను తల్లి కాబోతున్నట్టు మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రకటించారు. ఈ విషయాన్ని లావణ్య త్రిపాఠి తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.దీంతో మెగా ఫ్యామిలీ సంతోషంలో మునిగి తేలుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మెగా అభిమానులు వెల్ కమ్ బుల్లి మెగా హీరో అంటూ విషెష్‌లు పెడుతున్నారు. లావణ్య త్రిపాఠి మెగా హీరో




వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే.వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి ఇద్దరి కలిసి రెండు సినిమాల్లో నటించారు. మిస్టర్, అంతరిక్షం సినిమాల్లో వీరిద్దరు జంటగా కనిపించారు. ఆ సమయంలో ఏర్పడిన పరిచియం ప్రేమగా మారింది. లావణ్య త్రిపాఠితో ప్రేమాయణం సాగించిన వరుణ్ తేజ్.. తమ ప్రేమను పెళ్లి వరకు తీసుకువెళ్లాడు. వీరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించడంతో..మెగా ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి.నవంబర్ 1న ఇటలీలో వరుణ్ తేజ్ - లావణ్య త్రిపాఠిల పెళ్లిని మెగా ఫ్యామిలీ ఇటలీలో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. పెళ్లి తరువాత వరుణ్ తన సినిమాలతో బిజీగా మారాడు. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తరువాత చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. ఆమె మిస్ పర్‌ఫెక్ట్ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిది. ఆ తర్వాత మరో సినిమాను ఇప్పటి వరకు ప్రకటించలేదు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్న లావణ్య తన పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తుంది.

# సింగర్ సోనూ నిగమ్ వివాదం, ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేయబోతున్నారా

సోనూ నిగమ్ కన్నడ పాట గురించి చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. కన్నడ చిత్ర పరిశ్రమ ఆయనపై నిషేధం విధించాలని ఆలోచిస్తోంది. సోనూ వివరణ ఇచ్చినా, వివాదం చల్లారేలా లేదు. ఇంతకీ ఏం జరగబోతోంది?
సోనూ నిగమ్ తన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్నారు. కన్నడ చిత్ర పరిశ్రమ ఆయనపై నిషేధం విధించే అవకాశం ఉంది. ఇటీవల బెంగళూరులో జరిగిన లైవ్ కచేరీలో, కన్నడలో పాట పాడమని అడిగిన వారిపై సోనూ అసహనం వ్యక్తం చేసిన వీడియో వైరల్ అయింది. దీంతో కన్నడ చిత్ర పరిశ్రమ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సోనూ వివరణ ఇచ్చినప్పటికీ, నిషేధం విధించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.సోనూ నిగమ్‌పై కన్నడ చిత్ర పరిశ్రమ నిషేధం?కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం ఏర్పాటు చేసింది. సంగీత దర్శకుల సంఘం, నిర్మాతల సంఘం, ఇతర ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొంటారు. సోనూ నిగమ్‌ను



కన్నడ చిత్రాలలో పనిచేయకుండా నిషేధించే అవకాశాలపై చర్చించారు. సాధు కోకిల, హరికృష్ణ, అర్జున్ జన్య, ధర్మ విష్ వంటి ప్రముఖులు హాజరయినట్టు తెలుస్తోంది. సోనూ నిగమ్ వ్యాఖ్యలు కన్నడ చిత్ర పరిశ్రమను అవమానించేలా ఉన్నాయని వారు భావిస్తున్నారు.సోనూ నిగమ్ ఏం అన్నారు?కన్నడలో పాట పాడమని కోరిన వారితో సోనూ, "ముందు కన్నడలో పాడాను. కానీ ఒకడు మాత్రం 'కన్నడ కన్నడ' అంటూ బెదిరించాడు. ఇదే కదా పహల్గాంలో జరిగింది? ఇదే కదా మీరు చేస్తున్నది? ఎవరన్నారో చూసుకోండి. నేను కన్నడిగులను ప్రేమిస్తాను. ఐ లవ్ యూ ఫ్రెండ్స్" అని అన్నారు. ఈ వీడియో వైరల్ అవ్వడంతో సోనూపై విమర్శలు వెల్లువెత్తాయి. బెంగళూరులోని అవలాహల్లి పోలీస్ స్టేషన్‌లో కన్నడిగుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపిస్తూ ఎఫ్ఐఆర్ నమోదైంది.సోనూ నిగమ్ వివరణవివాదంపై సోనూ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేసి వివరణ ఇచ్చారు.

# యుద్ధంలో గెలిస్తే మాధురీ దీక్షిత్‌ను తీసుకుంటా పాకిస్తాన్ మౌలానా సంచలన వ్యాఖ్యలు



ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. దీని తర్వాత, సింధు నదీ ఒప్పందాన్ని నిలిపివేయడంతో సహా పాకిస్తాన్‌పై భారత దేశం అనేక కఠిన చర్యలు తీసుకుంది. దిగుమతులు నిలిపివేయబడ్డాయి. సరిహద్దు మూసి వేయబడింది. పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వీసాలు రద్దు చేయబడ్డాయి. ఈక్రమంలోనే పాకిస్తాన్ నాయకులు అణు దాడి చేస్తామని బెదిరించారు. పాకిస్తాన్ మతగురువు వివాదాస్పద వ్యాఖ్యఅదే సమయంలో భారత సైన్యం ఏ పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధం వచ్చే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు చెందిన ఓ మతగురువు చేసిన వివాదాస్పద వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ఆయన మాట్లాడిన వీడియో ఎక్స్‌లో వైరల్‌గా వ్యాపిస్తోంది. మాధురీ దీక్షిత్‌ను తీసుకుంటాఆ వీడియోలో, ఒక మతగురువు తన కొడుకు పక్కన కూర్చుని మాట్లాడుతున్నాడు. అందులో, భారత్‌పై యుద్ధంలో పాకిస్తాన్ గెలిస్తే మాధురీ దీక్షిత్‌ను తీసుకుంటానని అన్నారు. ఆయన వ్యాఖ్య తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది.

# ఎడారులను దాటుకుంటూ.. ఇసుక తుఫానుల మధ్య..

దర్శకుడు పూరి జగన్నాథ్ ముక్కుసూటి మనిషి. ఏదైనా కొట్టినట్లు మాట్లాడతారు. సొసైటీలో జరిగే విషయాలపైనా ఆయన అలాగే మాట్లాడతారు. ఇక ఆయన మ్యూజింగ్‌కు ఎంత క్రేజ్ ఉందో తెలిసిందే! ఏదో ఒక ఆసక్తికర విషయాన్ని తీసుకుని దాని గురించి వివరంగా చెబుతారు. తాజాగా మరో ఆసక్తికర విషయాన్ని ఆయన మ్యూజింగ్ ద్వారా చెప్పారు. ఈసారి సిల్క్ రోడ్ గురించి వివరించారు.
"చైనా నుంచి యూరప్ వరకూ ఒక కనెక్టింగ్ రూట్ ఉండేది. దాని పేరు సిల్క్ రోడ్. అప్పట్లో చైనా సిల్క్‌కు యూరప్‌లో విపరీతమైన డిమాండ్ ఉండేది. సిల్క్ బిజినెస్ కోసం ప్రారంభమైన రూట్ ఇది. 36 దేశాలను కలుపుతూ 6,400 కిలోమీటర్లు ఆ రోడ్ ఉండేది. చైనా, మంగోలియా, కజికిస్థాన్, సిరియా, టర్కీ, పాకిస్థాన్, ఇరాన్, ఇరాక్, ఈజిప్ట్ ఇలా అన్ని దేశాలు ఆ రోడ్‌కు కనెక్ట్ అయి ఉంటాయి. అయితే, ఈ రూట్‌లో వెళ్తే ప్రాణాలతో వస్తారో లేదో ఎవరికీ తెలియదు. అంత ప్రమాదకరంగా ఉంటుంది. ఎందుకంటే ఎన్నో ఎడారులను దాటుకుంటూ వెళ్లాలి. ఇసుక తుఫానుల మధ్య ప్రయాణం చేయాలి. పైగా విపరీతమైన ఉష్ణోగ్రత ఉంటుంది.



ఒంటెలు, గుర్రాలు లేకుండా ఎవరూ ప్రయాణం చేయలేరు. చైనా నుంచి టర్కీకి చేరాలంటే ఒక సంవత్సరం పట్టేది. ఈ రోడ్ ద్వారా ఇండియా నుంచి సిల్క్‌తో పాటు మసాల, కుంకుమ, దాల్చిన చెక్క, మిరియాలు ఎగుమతి చేసేవారు. చైనా నుంచి ఏనుగు దంతాలు, రోమ్ నుంచి బంగారం, వెండి ఎగుమతి చేసేవారు. ఇలా రకరకాల బిజినెస్‌లు జరిగేవి. ఈ రోడ్ వల్ల ఇస్లాం బుద్ధిజం, క్రిస్టియానిటీ అక్కడి నుంచి ఇక్కడికి, ఇక్కడి నుంచి అక్కడికి వచ్చేవి ఫస్ట్ టైమ్ చైనా వాళ్లు పేపర్, గన్ పౌడర్ తయారు చేశారు. వాటిని ప్రపంచమంతా కొనాల్సి వచ్చింది. ఆ రూట్ చంఘిజ్ ఖాన్ ఎంపైర్ చేతిలో ఉండేది. వాళ్లే దౌర్జన్యం చ్టేసవారు. మార్క్ పోలో ఈ రూట్‌ను ఉపయోగించుకుంటూ పేపర్, బొగ్గు అమ్మడం మొదలుపెట్టారు."ఈ రూట్ మధ్యలో దోపిడీ దొంగలు దాడి చేసేవారు. వాళ్ల నుంచి తప్పించుకోవడానికి అందరూ వెయ్యి ఒంటెలతో ప్రయాణించేవారు. ఈ రూట్‌లో వ్యాపారం చేయాలంటే కత్తి పట్టుకొని బయల్దేరాలి. 1500 సంవత్సరాలపాటు ప్రపంచమంతా ఈ దారినే ఉపయోగించింది. ఈ రూట్‌లో బిజినెస్ చేయడానికి అందరూ ఒక ప్రత్యేక భాష ఉపయోగించేవారు. దాని పేరు మాలి. ఆ తర్వాత సముద్రమార్గం కనిపెట్టడం వల్ల ఈ సిల్క్ రోడ్డు ప్రయాణాన్ని తగ్గించేశారు. వరల్డ్ గ్లోబలైజేషన్‌కు మొదటి కారణం ఈ సిల్క్ రూటే. సంస్కృతి, టెక్నాలజీ, మతాలు ఇలా ఎన్నో అంశాలు అందరూ ఎక్స్‌ఛేంజ్ చేసుకునేవారు.

# బ్యాక్‌లెస్ ఫొటోలతో 'శ్రీలీల'ఈ టాలెంట్ కూడా ఉందా



శ్రీలీల ఈపేరు తెలుగు నాట తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన కొద్ది సమయంలోనే తిరుగులేని గుర్తింపు దక్కించుకుని దక్షిణాదిన అప్రతిహాతంగా దూసుకుపోతోంది. ఇప్పటికే చేతిలో అర డజన్‌కు పైగా సినిమాలతో కెరీర్‌లో హై రేంజ్‌లో దూసుకెళుతుంది. తాజాగా బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టిన ఈ ముద్దుగమ్మ అక్కడ రెండు చిత్రాలు సైతం చేస్తుంది.
అయితే సినిమాల పరంగా ఎంత బిజీగా ఉన్నా పర్సనల్ లైఫ్ మాత్రం మిస్సవకుండా చూసుకుంటోంది. ఇప్పటికే డాక్టర్ పూర్తి చేసిన శ్రీలీల సమయం దొరికితే ప్రైవేటు ఫొటో షూట్లు సైతం చేస్తూ తన అభిమానులను అలరిస్తోంది. ఫ్రీ టైంలో తను దత్త తీసుకున్న పిల్లలతో కాలక్షేపం చేస్తూ వారి ఆలనా పాలనా చూసుకుంటుంది.తాజాగా చీరకట్టులో బ్యాక్‌లెస్‌గా పోజులిస్తూ కుర్రకారును గిలిగింతలు పెట్టింది. ఇప్పుడీ ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చేస్తున్నాయి. వాటిని చూసిన వారంతా అమ్మడిలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేయండి మరి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861